LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు  జీవనప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్ రైతు

సంపుటి:74  సంచిక:27  4.7.2003  శుక్రవారం  12పేజీలు  విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు


♦ ప్రతి రోజు 3గం॥ నుండి 7గం॥ వరకు నోరూరించే పిజాలు, బర్గర్స్, కట్లెట్లు ఇంకా రకరకాల స్నాక్స్ ♦ వెజిటేరియన్ మీల్స్ Rs. 45/- (మధ్యాహ్నం మాత్రమే) ♦ అందరికీ అందుబాటులో ఎన్నో రకాల నాన్‌వెజ్ ఐటమ్స్ ♦ ప్రతి ఆదివారం నెల్లూరు స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే (అన్ని టాక్స్‌లతో కలిపి) ♦ శుభకార్యాలకు, కాన్ఫరెన్స్‌లకు ఆధునిక వసతులతో 100 నుండి 200 సభ్యులకు, 200 నుండి 400 సభ్యులకు సరిపడే ఫుల్లీ ఏర్‌కండీషన్డ్ బేంక్వెట్ హాల్స్ ♦ 100 నుండి 150 వరకు పార్టీలకు, ఫంక్షన్లకు - రూఫ్‌టాప్‌లో పూల్‌సైడ్ ఓపెన్ హాలు.

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★★★ హోటల్

D.R. UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3.Phones : 2317777 - 10 Lines



కావలిలో జర్నలిస్టులపై జరిగిన దాడిని సీనియర్ జర్నలిస్ట్ రామ్మోహన్‌రావు వివరిస్తుండగా వింటున్న కలెక్టర్ అనంతరాము, ఐజి చంద్రశేఖరరెడ్డి, ఎస్పీ రాజేంద్రనాథ్.

## కొత్త కార్డులిచ్చేది కల్లేనా?

కోటి వరాలలో భాగంగా 10లక్షల మందికి రేషన్ కార్డులిస్తామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వాగ్దానం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతున్నది. ఆ ప్రచారంతో ఇప్పుడు మందలు మందలుగా జనం జన్మభూమి సభలకు ఎగబడి దరఖాస్తులు సమర్పి స్తున్నారు. ఒక్కొక్క గ్రామం నుంచి నూరు, నూటయాభై అప్లికేషన్లు వచ్చి పడుతున్నాయి. టౌన్‌లో, సిటీలలో అయితే వేలల్లో వుంది దరఖాస్తుల వరద. వీరందరినీ సంతృప్తిపరచాలంటే యాభై లక్షల నుంచి కోటి వరకు కొత్త కార్డు లివ్వాలి. అది అసాధ్యం. అసలు ఉన్న కార్డులే తగ్గించమని ప్రపంచ బ్యాంకు

**తన మెడకు తానే ఉచ్చు బిగించుకొంటున్న ముఖ్యమంత్రి**

వత్తిడి చేస్తూంది. అందుకే గత నాలుగై దేళ్లలో బోగస్ కార్డుల ఏరివేత జరిపిం చారు. ఇప్పుడొచ్చిన అప్లికేషన్లలోనూ మూప్పాతిక భాగం బోగస్‌వే. కాని ఆ మాట చెప్పి కొందరికి ఇచ్చి, కొందరికి నిరాకరిస్తే గ్రామాలలో అశాంతి చెలరేగు తుంది. ఎన్నికల సమయంలో దాని వల్ల పార్టీకి నష్టమే తప్ప, లాభం వుండదు.

ఈ ఆలోచనతోనే జన్మభూమి సభల్లో ఎగబడుతున్న జనాన్ని చూసి హడలిపోతున్నారు - తెలుగు నేతలు. రాజశేఖరరెడ్డి పాదయాత్ర వల్ల ఏర్పడిన రాజకీయ అనుకూల వాతావరణం నుంచి ప్రజల దృష్టి మరల్చాలనే రాత్కా

తరువ 7వపేజీలో

## ఈ సస్పెన్షన్‌తోనైనా క్షాళన జరుగుతుందా?

నెల్లూరు మునిసిపల్ కమీషనర్ సాంబశివరావును సస్పెండ్ చేసింది - రాష్ట్ర ప్రభుత్వం. నూట యాభై ఏళ్ల చరిత్ర కల్గిన నెల్లూరు పురపాలక సంస్థలో కమీషనరు స్థాయి అధికారిని ఇట్లా సస్పెండ్ చేయడం బహుశా ఇదే ప్రథమం కావచ్చు. ఆయన నెల్లూరుకు వచ్చి తొమ్మిది నెలలు కూడా కాలేదు. ఇంత స్వల్పవ్యవధిలోనే అంత రోత పట్టి పోయిన అధికారి కూడా వేరొకరు వుండరు.

ఒకరకంగా సాంబశివరావు గారి సస్పెన్షన్‌కు పుణ్యం కట్టుకొన్నది జమీన్ రైతు పత్రికేనని చెప్పవచ్చు. ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్ టైమర్స్ పరికరాల కొను గోలులో ఆయన అనుసరించిన అక్రమ పోకడలను మే 16తేది సంచికలో బయటపెట్టాము. ఆ చిన్న వార్త మునిసి పల్ యంత్రాంగంలో పెను కదలిక సృష్టించింది. ఎవరికి వారు ఉలిక్కిపడి ఈ బురద తమ వంటికి అంటకుండా జాగ్రత్తపడ్డారు. కమీషనరు గారు మాత్రం తప్పించుకోలేక పోయారు.

వీధి దీపాలు వెలిగించడం, ఆర్పడం ఆటోమేటిక్‌గా జరిపించే పరికరం ఒకదానిని హైదరాబాదు కంపెనీ ఒకటి తయారు చేస్తున్నదట. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో వాటి కొను గోలు కోసం ప్రభుత్వం రెండేళ్ల క్రితం ఒక జిఓ విడుదల చేసింది. అయితే ఆ పరికరం ఎట్లా పని చేస్తున్నదీ ఎవ్వరూ పరిశీలించలేదు. ఆ కంపెనీ ప్రతినిధులు సాంబశివరావు వద్దకు వచ్చి, తమకు కొనుగోలు ఆర్డరు ఇస్తే 30శాతం కమీ షన్ ఇస్తామని ఆఫర్ చేశారట. ఉట్ట ఉడియంగా అంత డబ్బు వచ్చి పడు తుందనే సరికి ఆయనలో ఆశ రెపరెపలా డింది. జనవరి 31తేది కౌన్సిల్ సమా వేశంలో ఈ అంశం చేర్పించి, తీర్మానం చేయించాడు. కౌన్సిల్ అజెండాలో ఇటు వంటి కొనుగోళ్లు,పనులు తదితరాల మంజూరు ప్రతిపాదనలు పెట్టడం మామూలే. తీర్మానం తర్వాత టెండర్లు, గిండర్ల వంటి ప్రక్రియ చాలా వుంటుంది. అయితే కమీషనరు గారు వాటినేమీ పట్టించు కోకుండా తీర్మానం చేసిన మూడంటే మూడు రోజులలో నేరుగా కొనుగోలు ఆర్డరు ఇచ్చేశాడు. వారు పరికరాలు తెచ్చి బిగించడం ప్రారంభించారు. కాని వాటిలో ఒక్కటీ పని చేయలేదు. ఇది తెలుసుకొని ఛైర్మన్ అనురాధ గారు కమీషనర్‌ను నిలదీశారు. ఆయన నుంచి సరైన సమాధానం రాకపోయేసరికి ఫిబ్రవరి 18తేది మునిసిపల్ డైరక్టర్‌కు

తరువ 7వపేజీలో

## ఫలించిన పాత్రికేయ పోరాటం!

విలేఖరులపై లాఠీల ప్రతాపం చూపించిన కావలి పోలీసు తన తప్పుకు ప్రాయశ్చితం అనుభవించక తప్పలేదు. తస్లీమా బాను హత్యకు నిరసనగా 26తేది ప్రజా సంఘాలు తలపెట్టిన బహిరంగ సభకు హాజరైన విలేఖరులపై కావలి సిఐ, డిఎస్పీలు వీర నాట్యం చేసిన సంగతి తెలిసిందే! ఆ ప్రతాపానికి తేజ టివి విలేఖరి, వీడియోగ్రాఫర్ వళ్లు వాయబెట్టుకున్నారు. దీనిపై జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నిరసన పోరాటం జరిపింది. సంఘటన జరిగిన వెంటనే పోలీసు ఉన్నతాధికార్ల దృష్టికి తీసుకవెళ్తే - వారు తేలికగా తీసిపారేశారు. దానితో విలేఖరులకు ఉద్యమం తప్ప లేదు. కలెక్టర్ గారికి సంఘటన సమస్తం వివరించి; అన్యాయంగా విలేఖరులను దాడిచేసిన సిఐ, డిఎస్పీలను సస్పెండ్ చేయాలని; అది జరిగే వరకు తాము జన్మభూమి సభలతో సహా ప్రభుత్వ కార్యక్రమాల వార్తలు బహిష్కరిస్తామని అల్టిమేటం ఇచ్చారు. మరొక ప్రక్క ప్రెస్ కౌన్సిల్‌కు, మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదులు పంపారు. దెబ్బలు తిన్న విలేఖరికి నెల్లూరు పెద్దాస్పత్రిలో చికిత్స చేయించి, ఇన్జురీ సర్టిఫికేట్ తీసుకొన్నారు. జర్నలిస్టుల సంఘం హైదరాబాదు నేతలు అక్కడి హోంమంత్రిని, సమాచార మంత్రిని కలసి నిరసన తెల్పారు. ఇన్నివైపుల నుంచి విలేఖరులు చుట్టుముట్టడంతో పోలీసుకు వూపిరాడలేదు. ఈలోగా ఎస్పి

**అన్యాయంగా విలేఖరులపై విరుచుకపడిన కావలి సిఐ, డిఎస్పీల బదలీ!**

కె.రాజేంద్రనాథ్‌రెడ్డి గారు కావలికి వెళ్లి వాస్తవాలు విచారించారు. సిఐ, డిఎస్పీలు తొందరపాటుతో వ్యవహరించింది నిజమేనని ఆయనకు అర్థమైంది. సంఘటన తర్వాత డిఎస్పి మాట్లాడిన మాటలు, చేసిన ప్రకటనలు కూడా హుందాగా లేవని అంగీకరించారాయన.

గుంటూరు రేంజ్ ఐజి చంద్రశేఖర రెడ్డి విచారణ కోసం నెల్లూరు వచ్చారు. 30తేది ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో ఆయన, కలెక్టరు, ఎస్పిలు కలిసి విలేఖరులతో సుదీర్ఘ సమావేశం జరిపారు. ఏదో తెలియక తప్పు జరిగిందని భావించి, క్షమాపణలతో సర్దుకోమని విలేఖరులకు సూచించారు. కాని వారు విన్పించుకోలేదు. సస్పెన్షన్ కోసం పట్టు బట్టారు. జన్మభూమి బహిష్కరణ వల్ల తమ పార్టీకి నష్టం కల్గుతుందని భయపడిన సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి - విలేఖరులను సంతృప్తిపరచక తప్పదని హెచ్చరించడంతో అధికారులపై వత్తిడి పెరిగి పోయింది. చివరకు సిఐను వెంటనే బదలీ చేసేటట్లు; డిఎస్పీ బదలీకి డిజిపికి నివేదిక పంపేటట్లు రాజీ కుదిరింది. పాత్రికేయుల పోరాటం ఫలించింది. మంత్రి చంద్రమోహన్‌రెడ్డి వత్తిడి, కలెక్టరు గారి చొరవ లేకుంటే ఈ సమస్య ఇంత సునాయాసంగా పరిష్కారమయ్యేది కాదనడం నిజం. ఎస్పి గారు కూడా పెద్ద మనసు చేసుకొని రాజీకి అంగీకరించారు.

తరువ 7వపేజీలో

పదవ తరగతి ఇన్‌స్టంట్‌లో పాసైన విద్యార్థులకు అల్-హుదా పాలిటెక్నిక్ వారి శుభవార్త!

☆ OC, BCలకు ఫీజు చెల్లింపులో ఇన్‌స్టాల్‌మెంట్ వసతి కలదు.

☆ గవర్నమెంట్ వారి పాలిటెక్నిక్ ఎంట్రన్స్ (CEEP)తో నిమిత్తం లేకుండా మేనేజ్‌మెంట్‌వారి కోటా క్రింద అడ్మిషను పొందవచ్చును.

2003-2004 విద్యా సంవత్సరమునకు క్రింద పేర్కొన్న ఇంజనీరింగ్ డిప్లమో కోర్సులలో పరిమితమైన సీట్లు కలవు. వెంటనే సంప్రదించండి.

మూడు సం॥ల డిప్లమో ఇంజనీరింగ్ కోర్సులు: 1) ఆటోమొబైల్ 2) మెకానికల్ 3) కంప్యూటర్స్ 4) ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ 5) ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్

అర్హత: SSC, NOS, CEEP/Non CEEP, కంపార్ట్‌మెంట్ మరియు పదవ తరగతి తత్సమాన ఉత్తీర్ణులైన వారు అర్హులు.

ఇంటర్ ఒకేషనల్ కోర్సు (I.V.C) పాసైన వారు కూడా పాలిటెక్నిక్ రెండవ సంవత్సరం నందు అడ్మిషన్ పొందవచ్చు.

ఫీజు: 1. OC, BCలకు రు.10,830/-లు.
2. S.C, STలకు రు. 330/-లు మాత్రమే.

(వ్యాను మరియు హాస్టల్ వసతి కలదు)


అడ్మిషన్లు పొందగోరువారు ఒరిజినల్ సర్టిఫికేట్లతో ప్రిన్సిపాల్ గారిని సంప్రదించగలరు.

సయ్యద్ అక్రమ్ మొహిద్దీన్
ప్రెసిడెంట్

చల్లా అంజిరెడ్డి
జనరల్ సెక్రటరీ & కరస్పాండెంట్

ఫోన్స్: కాలేజ్: 0861-2320637, 2346554
ప్రెసిడెంట్: 0861-2325786 (R), 98850-24429 (సెల్)
కరస్పాండెంట్: 0861-2324808 (R), 94402-49834 (సెల్)

అల్-హుదా పాలిటెక్నిక్
(అన్-ఎయిడెడ్ ముస్లిం మైనార్టీ ఇన్‌స్టిట్యూషన్)
(Approved by A.I.C.T.E.,NewDelhi & Govt. of A.P.) G.O.Ms No.44 Dt. 07.02.94
చిల్డ్రన్స్ పార్కురోడ్డు, చింతారెడ్డిపాలెం దగ్గర, నెల్లూరు - 2.



ఆదాల రాఘవరెడ్డి తనయుడు - వంశీకృష్ణ మేకపాటి చంద్రశేఖరరెడ్డి తనయ లక్ష్మీరచన - వివాహం జూన్ 22తేది హైదరాబాద్‌లో వైభవంగా జరిగింది!

# న్యాయ దేవతను వివస్త్ర చేస్తుంటే న్యాయమూర్తుల మౌనం ఎక్కడి న్యాయం?

సణుగుడు


డోలేంద్ర

న్యాయమూర్తులు నిజాయితీగా వుండడమే కాదు - నిజాయితీగా వున్నట్లు కూడా కన్పించాలనేది నియమం. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలలో విశ్వాసానికి ప్రాణం అదే. అయితే ఇప్పటి న్యాయాధీశులకు ఈ నియమ పాలన పట్ల ఆసక్తి వున్నట్లు కన్పించడం లేదు. న్యాయ వ్యవస్థలో అవినీతిపైన, న్యాయమూర్తుల అక్రమ ప్రవర్తనపైన ఇటీవలి కాలంలో లెక్కకు మించి వార్తాకథనాలు ప్రచారంలోకి వస్తున్నాయి. పత్రికలలో వ్యాసాలు ప్రచురితమౌతున్నాయి. ఇటీవల ఒక ఆంగ్లపత్రిక న్యాయవ్యవస్థ తన విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందని కవర్ పేజీ కథనం ప్రచురించింది. అది జాతీయ స్థాయి పరిస్థితిపై వ్యాఖ్యానం. రాష్ట్ర స్థాయిలో, జిల్లా కేంద్రాలలో కోర్టులు, న్యాయమూర్తుల గురించి చులకనగా మాట్లాడడం ఒక ఫ్యాషన్‌గా మారింది. హైకోర్టు ఆవరణంలో, బార్ గదులలో ఇటు లిటిగెంట్లు అటు న్యాయవాదులు కూడా న్యాయమూర్తుల గురించి వ్యంగ్య వ్యాఖ్యానాలు చేయడం సర్వ సాధారణమై పోయింది. కేసుల విచారణ, తీర్పుల ప్రకటనల్లో న్యాయ మూర్తుల శీలాన్ని శంకిస్తూ మాట్లాడు కోవడం ఒక అలవాటుగా మారింది. కొందరు న్యాయవాదులైతే జడ్జీలకు డబ్బిచ్చి కేసు అనుకూలం చేయిస్తాం అని పబ్లిక్‌గా ప్రచారం చేసుకొని మరీ తమ వద్దకు కక్షిదారులను ఆకర్షించ చూస్తున్నారు. కేసు ఓడిపోయిన ప్రతి న్యాయవాదీ తన కక్షిదారులను ఓదార్చేం దుకు వాడుతున్న మంత్రం న్యాయ మూర్తుల అవినీతే! ఎదుటి లాయరు డబ్బిచ్చి జడ్జిని కొనేయబట్టి కేసు వ్యతి రేకమైంది అని సులభంగా చెప్పేస్తు న్నారు. ఏలేరు భూసేకరణ స్కాం వంటి కేసులలో న్యాయమూర్తుల అవినీతిని

తొరవ 7వపేజీలో


గొంతు సంబంధ వ్యాధుల నిర్ధారణ - ఇప్పుడు ఎంతో సులభతరం

నెల్లూరులో ప్రప్రథమంగా మాడరన్ ENT హాస్పిటల్‌లో వీడియో ఎండోస్కోపి ప్రారంభం



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పెంటాక్స్ - జపాన్‌వారి వీడియో ఫైబర్ ఆప్టిక్ లారింగో బ్రాంకోస్కోప్ (థెరపెటిక్ మరియు డయాగ్నొస్టిక్) Fibreoptic Video Laryngo Bronchoscope.

*Pentax - Japan*

❖ గొంతు నొప్పి ❖ గొంతు క్యాన్సర్ ❖ గొంతు నుండి రక్తము కారుట ❖ గొంతుబొంగుర పోవుట ❖ మింగుడు పడుటకు కష్టమగుట ❖ ప్రమాదవశాత్తు గొంతులో ఇరుక్కున్న నాణెములు, పిన్నులు, ఎముకలు మొ॥ ❖ ఊపిరితిత్తుల క్యాన్సర్లు / గడ్డలు ❖ స్వర పేటిక పాలిప్స్ ❖ వోకల్ నాడ్యూల్స్ ❖ సిస్ట్స్, ట్యూమర్ బయాప్సీలు.



డా॥ ఉస్మాన్ షరీఫ్, M.S., E.N.T. సర్జన్

పెద్ద మిత్తిగాని, గాంతిపై గాటు లేకుండా, నాప్తి లేకుండా ఈ అత్యాధునిక వీడియో ఎండోస్కోపి ద్వారా ఎంతో సులభంగా వ్యాధి నిర్ధారణ మరియు చికిత్స చేయబడును.

మాడరన్ చెవి, ముక్కు, గొంతు వైద్యశాల

MODERN E.N.T. HOSPITAL

డా॥ రామచంద్రారెడ్డి హాస్పిటల్ ఎదురుగా, నెల్లూరు. Ph: (C) 2325868, (R) 2324762, 2312980


# పెండ్లిండ్లు

## ఆదాల తనయుడు మేకపాటి తనయ!

సివిల్ కాంట్రాక్టుల రంగంలో నెల్లూరీయుల ప్రతిభ, ప్రాముఖ్యత, ప్రాభవాలకు ప్రతీక అవదగిన సీనియర్ కాంట్రాక్టరు; 'ధనార్జన' కంటే 'జనార్జన' పట్ల అధిక మక్కువ కల్గిన స్నేహ పాత్రుడు; కుబేర స్థానానికి ఎదగడానికి తనకు సహకరించిన ప్రతి నిచ్చెన మెట్టునూ అనుక్షణం గుర్తు చేసుకొని, గురుత్వంతో వ్యవహరించే విశాలహృద యుడు; తనతోపాటు తన చుట్టూ వున్నవారిని కూడా పైకి తేవాలనే తలంపు కల్గిన సహృదయుడు; మాట కఠినమైనా మెత్తటి మనసు కల్గిన భోళాశంకరుడు ఆదాల రాఘవరెడ్డి - తన కుమారుడు వంశీకృష్ణకు - ఉదయ గిరి రాజకీయ సామ్రాజ్యంలో పల్లకీలు మోయడం తప్ప ఎక్కే ఛాన్సు ఎప్పటికీ దొరకని అన్‌లక్కీ పొలిటీషియన్; సిరి సంపదలలో మునిగి తేలగల్గే స్థోమత వున్నా 'శ్రామికుడి'గా గడపడానికి, కన్నడ డానికి ఇష్టపడే నిరాడంబరుడు; అరమరి కలు లేకుండా అందరితో కలసిపోయే స్నేహపాత్రుడు; మాజీ ఎమ్మెల్యే మేకపాటి రాజమోహన్‌రెడ్డి సోదరుడు - మేకపాటి చంద్రశేఖరరెడ్డి తనయ - లక్ష్మీరచనతో పరిణయం జూన్ 22తేది హైదరా బాద్‌లో ఘనంగా జరిపించారు. రాజ కీయ, వ్యాపార, సాంఘిక, అధికార, న్యాయ రంగాలలో విస్తృతంగా వ్యాపిం చిన ఆదాల రాఘవరెడ్డి గారి మిత్ర జన సందోహంతో జంట కల్యాణ మండ పాలు క్రిక్కిరిసిపోయాయి.

## పోట్లపూడి సుధీర్

పోట్లపూడి సుధీర్‌గా చిరపరిచి తుడు; ఏ పదవీ, ప్రయోజనం ఆశించ కుండా చేతి చిలుము వదిలించుకొని రాజకీయం చేసే కాంగ్రెస్‌భక్తుడు; ఉన్నత స్థాయి పలుకుబడి, పరిచయాలు పుష్క లంగా వున్నప్పటికీ వ్యాపారోన్నతికి వాడు కొని ఎరుగని అలోకికుడు - చిల్లకూరు సుధీర్‌రెడ్డి కుమారుడు - అంటే గూడూరు ప్రముఖ డాక్టర్ సిఆర్.రెడ్డి గారి మనుమడు - ప్రదీప్ బి.టెక్.కు - ఈదగాలి, కె.శివకుమార్‌రెడ్డి తనయ రాణి స్మితతో పరిణయం జూన్ 11తేది నెల్లూరు సిపిఆర్ కళ్యాణ మండపంలో జనసమ్మర్దంగా జరిగింది.

## వేమారెడ్డి వివాహం

వరగలి సంస్థానంలో ఈదగాలి కమతం నిర్వాహకుడు; న్యూక్లియర్ ఫామిలీ కాన్సెప్ట్‌తో నడుస్తున్న ఈ జెట్ యుగం లోనూ ఉమ్మడి కుటుంబ సాంప్రదాయం కొనసాగింపుకు ఇష్టపడే వేమారెడ్డి కుటుంబీకుడు; మద్రాసులో పోస్ట్‌గ్రాడ్యు యేషన్ చేసినా ఫక్తు పల్లెటూరి పెద్ద మనిషి నడత, మాట పాటించే నిరాడం బరుడు; స్నేహానికి విలువనిచ్చే మంచి మిత్రుడు; వెంకటాచలం సమితి రాజ కీయాలలో పాతికేళ్ల నుంచి పోరాటం తప్ప ప్రశాంతత ఎరుగని సమరశీలి వేమారెడ్డి రాజగోపాలరెడ్డి కుమారుడు వంశీ; చిత్తూరు, న్యూట్రిన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్; తన ఉత్పత్తుల పరిధి తరహా తిరుగా మాట్లాడే కె.శివ మోహన్‌రెడ్డి కుమార్తె మోపేపాల పెండ్లి జూన్ 4తేది నెల్లూరు సిపిఆర్ కళ్యాణ మండపంలో కమ్మలకింపుగా జరిగింది.

## తడకలూరు పరిణయం

దగదర్తి మండలం, తడకలూరు రైతు పెళ్లూరు సుబ్బయ్య వాయుడి పుత్రుడు సురేష్; పొదలకూరు మండలం - నావూరు సుధాకర్‌బాబు కుమార్తె మాధురి మ్యారేజి జూన్ 19తేది నెల్లూరు రాజరాజేశ్వరి కళ్యాణ వేదికలో జరిగింది.

## ఐఎన్‌టియుసి రాధయ్య

ఐఎన్‌టియుసి నాయకుడు, కాం గ్రెస్ ప్రేమికుడు, కార్మిక వాయకత్వం నుంచి హైదరగడానికి పాతికేళ్ల ప్రయాణం లోనూ ఫలితం చిక్కకున్నా అలుపూరాని ఔత్సాహిక రాజకీయవాది, బీసీలకు నమ్మకమైన ప్రతినిధి, కార్మికులకు విశ్వా సపాత్రుడై సేవకుడు - బూదాటి రాధయ్య ఏకైక కుమారుడు శివప్రసాద్‌కు నెల్లూరు టౌన్ కిసాన్‌నగర్ వాస్తవ్యుడు పంచమూర్తి జయరామయ్య ద్వితీయ కుమార్తె భాగ్యలక్ష్మితో పరిణయం జూన్ 14తేది వేదాయపాళెంలో జరిగింది.

## దూదివారి పెండ్లి

విడవలూరు మండలం దంపూరు వాసి, రిటైర్డ్ ఎంపిడిఓ - దూది రాఘ వయ్య కుమారుడు, కువైట్‌లో డిజైన్ ఇంజనీరుగా వున్న పెంచల శ్రీనివాస్‌కు; రిటైర్డ్ తాసిల్దారు స్వర్గీయ దూది సుబ్బయ్య దౌహిత్రి చందలూరు రామకో వులు కుమార్తె సుచంద్రికతో జూన్ 13తేది నెల్లూరు టిటిడి కళ్యాణ మండ పంలో పెండ్లి జరిగింది.

## యానాటి శీనయ్య

వెయ్యావులు కల్గిన వంశానికి వారసుడు, ఆ గతించిన వైభవ జ్ఞాపకాల వాసు కూడా ఎత్తని లోకికుడు, జిల్లాలో రొయ్యల పరిశ్రమ ఆద్యులలో ఒకడు, రొయ్యల సాగు కష్టాలు, నష్టాలపై పిహెచ్‌డికి సరిపడా జ్ఞానం 'మాత్రం' సంపాదించిన అభ్యుదయ రైతు, మంచి మిత్రుడు, నేలటూరు వాస్తవ్యుడు యానాటి శ్రీనివాసులు రెడ్డి కుమారుడు శోధర్‌రెడ్డి; కాకినాడలో స్థిరపడిన దొడ్ల కుటుంబీకుడు చంద్రకిరణ్‌రెడ్డి కుమార్తె శివాని - పరిణయం జూన్ 8తేది నెల్లూరు సిపిఆర్ కళ్యాణ మండపంలో కోలాహలంగా జరిగింది.

## సెంట్రల్ స్కూలు పెండ్లి

నెల్లూరులో కమర్షియల్ స్కూళ్ల నిర్వహణకు నాంది పల్కిన నెల్లూరు సెంట్రల్ స్కూల్ స్థాపకుడు కె.ఎస్.రావు కుమారుడు సువర్ధన్; విశాఖపట్నం వి.ఎస్.ప్రకాశరావు కుమార్తె విశాలల వివాహం జూన్ 8తేది విశాఖలో జరి గింది.

## తూపిలి శంకరయ్య

'జమీన్‌రైతు' కుటుంబ సభ్యుడు, నిండుకుండ వంటి మనిషి తూపిలి శంకరయ్య కుమార్తె భార్గవి; నవాబుపేట

తొరవ 7వపేజీలో

# లోక్‌పాల్ బిల్లు

రేపటి పార్లమెంట్ ఎన్నికలలో 'లోక్‌పాల్ బిల్లు ' ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది- కేంద్ర ప్రభుత్వం. లోక్‌పాల్ నియామకానికి సంబంధించి ఇప్పటికిది ఏడవ ప్రయత్నం. మూడున్నర దశాబ్దాలుగా ఇదిబిల్లులు, చర్చలు, వివాదాలు, వాదనల స్థాయిలోనే నిల్చిపోతున్నది. 1969లో మొదటిసారిగా స్వర్గీయ ఇందిరాగాంధీ ఈ ప్రతిపాదనచేశారు. అప్పుడు పార్లమెంట్‌లో బిల్లు కూడా ప్రతిపాదించారు. కాని లోక్‌సభ రద్దు కావడంతో అది మరుగున పడిపోయింది. ఆ తర్వాత మరొక ఆరుసార్లు లోక్‌పాల్ బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చింది. ఎప్పటికప్పుడు తెరమరుగైపోయింది. చివరిసారిగా 2001 ఆగస్ట్14తేది లోక్‌సభలో ప్రవేశపెట్టారు. కాని రాజకీయపార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో స్టాండింగ్ కమిటీకి అప్పజెప్పి, ప్రక్కన పెట్టేశారు. ఇప్పుడు తాజాగా మరొక ప్రయత్నం చేయబోతున్నారు.

దేశ రాజకీయ, పాలనా యంత్రాంగాలను శిథిలం చేస్తున్న అవినీతి చెద పురుగు నిర్మూలనకు ఒక శక్తివంతమైన ఆయుధం - లోక్‌పాల్. అవినీతి నిరోధానికి ఇప్పుడున్న చట్టాలు దిగువస్థాయి ఉద్యోగులకు మాత్రమే పరిమితం అవుతున్నాయి. కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నతాధికార్లను ప్రభుత్వ చట్టాలు ఏమీ చేయలేకపోతున్నాయి. అవినీతి చెదలు మాత్రం ఈ ఉన్నత స్థానాలలోనే తిష్టవేసి వుందనడం నిజం. ఆ వేరుపురుగు నిర్మూలించకుండా; ఆకులకో, కొమ్మలకో మందుచల్లి ఫలితం లేదు. ప్రజాప్రతినిధి, ప్రజాసేవకుడు అన్న నిర్వచనంలోని లొసుగులవల్ల రాజకీయవాదులు; కేంద్ర సర్వీసులకు చెందినవారమనే కుంటిసాకుతో ఉన్నతాధికారులు ఎంత పెద్ద తప్పుచేసినట్లు రుజువైనా శిక్షలు తప్పించుకొంటున్నారు. ఈ రెండువర్గాలకు చెందినవారి సంఖ్య పట్టుమని పదివేలు కూడా వుండదు. కాని దేశంలో చలామణిలో వున్న లక్షలాది కోట్ల అక్రమార్జనలో సగం వీరివద్దనే వుందని అంచనా! వీరి అవినీతిని నిరోధించడానికి, విచారించడానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి కల్గిన సంస్థ ఏర్పడాలన్న ఆకాంక్ష ప్రజాస్వామ్యవాదులలో చిరకాలంగావుంది. ఆ ఆకాంక్షకు ప్రతిరూపం- లోక్‌పాల్. ప్రధానమంత్రితో సహా దేశంలో ఎవ్వరిపైనైనా అవినీతి నేరవిచారణ జరిపి, శిక్షలు విధించే అధికారం కల్గిన స్వతంత్ర సంస్థ వుంటే కొంతలో కొంతైనా భయం ఏర్పడుతుందన్నది ఆశ.

ఇప్పుడు వాజ్‌పాయి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న లోక్‌పాల్ బిల్లు ఈ ఆకాంక్షలకు దగ్గరగా వుంది. ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ నాయకుడు, ఉభయసభల ప్రతిపక్షనేతలతో కూడిన కమిటీ- లోక్‌పాల్‌ను నియమించాలని; లోక్‌పాల్‌ను తొలగించే అధికారం - సుప్రీంకోర్టు ఛీఫ్‌జస్టిస్‌తో పాటు, ఇద్దరు సీనియర్ న్యాయమూర్తులతో కూడిన కమిటీకి మాత్రమే వుండాలని ఈ బిల్లులో ప్రతిపాదించారు. అయితే ఎన్నికల కమీషన్‌వలే దీనికి రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించడం లేదు. చిన్నచిన్న లోపాలు వున్నప్పటికీ ఈ విషయంలో ఈ బిల్లు ప్రతిపాదన ఒక పెద్ద ముందడుగుగానే భావించాలి. తాము చట్టాలకు అతీతం, తమను ఎవరూ ఏమీ చేయలేరు అనే ధీమాతో బరితెగించి ప్రవర్తిస్తున్న రాజకీయవాదులు, ఉన్నతాధికార్లకు ఒక ముక్కుతాడువలే అయినా పని చేస్తుంది- ఈ సంస్థ. కేవలం బిల్లు ప్రతిపాదించి, గతంలో వలే కాలదోషం పట్టిపోయేట్లు చేయకుండా; నిజాయితీగా లోక్‌పాల్ సంస్థ ఏర్పాటుకు సిద్ధపడితే వాజ్‌పాయి ప్రభుత్వాన్ని దేశప్రజలందరూ అభినందిస్తారు... ఆ సంస్థ నిజంగా స్వయం ప్రతిపత్తి కల్గి; తన నిర్వహణకు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడే దుస్థితి లేకుండా చట్టంలోనే నిధుల వనరు కల్పించి; అందుబాటులోని సిబిఐ, ఎసిబి వంటి ఏ దర్యాప్తు సంస్థనైనా తన అదుపులోకి తీసుకొనే స్వాతంత్ర్యం కల్గించి; తమ సిఫార్సులను ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలు చేసేటట్లు చూసే అధికారం దఖలు పరిస్తేనే లోక్‌పాల్ వల్లప్రయోజనం కల్గుతుంది. లేకుంటే రాష్ట్రాల స్థాయిలో వుండే లోకాయుక్తలవలె ఇదీ నిర్వీర్యమై పోతుంది. ప్రధాని వాజ్‌పాయి దేశప్రజల ఆకాంక్షలకు అనుగుణమైన స్థాయిలోనే లోక్‌పాల్ వ్యవస్థ నిర్మాణానికి పూనుకుంటారని ఆశిద్దాం!

జమీన్‌రైతు

## జమీన్‌రైతు 50ఏళ్ల క్రితం ఈవారం

3-7-1953

పేజీలు : 12 వెల : 0-2-0

### నెల్లూరుకు 18అసెంబ్లీ స్థానాలు

ఆంధ్ర శాసనసభ్యుల సంఖ్యను 140నుంచి 196కు డిలిమిటేషన్ కమిటీ పెంచారట. మొదట ఎలక్షన్ కమీషన్ ఆంధ్ర పార్లమెంట్ సభ్యుల సంఖ్యను 28గా నిర్ణయించి, ఆంధ్ర శాసనసభ్యుల సంఖ్యను దానికి అయిదింతలుగా పెంచి 140 చేశారు. ఆంధ్ర దేశంలో ఆందోళన ఫలితంగా ఆంధ్ర శాసనసభ్యుల సంఖ్యను 196గా నిర్ణయించారు. ఈ దామాషాన నెల్లూరు జిల్లాకు 18 అసెంబ్లీ స్థానాలు లభిస్తాయట.

### కమ్యూనిస్టుల వేషాలు

అనంతపురంలో ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ నీలం సంజీవరెడ్డి గారు భారత కమ్యూనిస్టులు రష్యా బానిసత్వాన్ని గూర్చి రెండు మాటలు చెప్పారు. వాటిని దిగువనిస్తున్నాము.

కమ్యూనిస్టులు రష్యాకు దాసులు. వారికి మానసపుత్రులు. వారు చెప్పితే వీరు జేసంటారు. ఆటీవల డాక్టర్లను అరెస్ట్ చేశారు. దేశ ద్రోహమన్నారు. వీరూ ద్రోహమన్నారు. వారు మరలా కాదన్నారు. ఎవరినో పట్టుకున్నారు. వీరు సరిఅన్నారు. వారు చెప్పిన దానికి తలవూపడమే వీరి పని. వీరికి అదీ తెలియదు, ఇదీ తెలియదు. పులివేషం వేయమంటే వేస్తారు, లేక ఎలుగొడ్డు వేషం వేయమంటే అదీ వేస్తారు.

## 50 ఏళ్ల క్రితం ఈ వారం

### ముఖ్యవార్తలు

#### బలిజేపల్లి లక్ష్మీకాంత కవి అస్తమయం

కవిసార్వభౌములును, సినిమా కళా వైదుష్యులునగు బలిజేపల్లి లక్ష్మీకాంత కవిగారు 2.7.53తేది కాళహస్తిలో అస్తమించారని తెల్పుటకు విచారిస్తున్నాం.

***

భారత గాయకులు, నాటకకర్తలు, కవులు దాదాపు 35మంది త్వరలో చైనా వెళ్లనున్నారు. వీరిలో నెల్లూరు కొరకు శ్రీ చంద్రశేఖరం, ఫిడేల్ వాద్య కుశలుడు చౌడయ్య, వల్లత్తోల్ మహాకవి సభ్యులుగా వున్నారు.

***

శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు రేపు (4తేది) ఆగ్రాకు బయలుదేరి పోతున్నారు. వారు 14తేది తిరిగి వస్తారు. జిల్లా కాంగ్రెస్ కార్యవర్గాన్ని ఆ తర్వాత ప్రకటిస్తారు. అంత వరకు శ్రీ బొమ్మా శేషురెడ్డి గారు జిల్లా కాంగ్రెస్ వ్యవహారాలు చూస్తారు.

### నెల్లూరు ముచ్చట్లు

#### జిల్లా కాంగ్రెస్

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా తిరుగా శ్రీ గోపాలరెడ్డి గారు ఎన్నుకోబడడం ముదావహం. ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులను భర్తీ చేయుటకు అధ్యక్షులకే అధికార మివ్వడం, పని చక్కగా జరగడానికి మంచి మార్గం.

ఏ కారణం చేతనైతేనేం గత సంవత్సరం పని చురుకుగా జరగలేదు. అధ్యక్షులన్నట్లు తాలుకా కమిటీలు ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదు. వాటిని

తరువాయి 10పేజీలో

# రైతులంటే ఇంత అలుసా?

రాష్ట్ర ప్రభుత్వం రైతులపై కక్ష సాధింపు ధోరణిలో వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో మునుపెన్నడూ లేనటువంటి కరవు పరిస్థితులు ఏర్పడి రైతు దారుణంగా దెబ్బతింటే రైతుల పట్ల సానుభూతితో వ్యవహరించాల్సిన ప్రభుత్వం రైతులను శత్రువులుగా చూస్తున్నది. విద్యుత్ ఛార్జీలు తలకు మించిన భారంగా పరిణమించాయని ప్రభుత్వానికి విన్నవించుకోను రాజధాని వెళ్తే కాల్పులు జరిపించింది. పశుగ్రాసం పంపిణీ గూర్చి అడిగిన రైతుపై ఒక కలెక్టర్ చేయి చేసుకొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో విత్తనాలు అడిగిన రైతులను, వరంగల్‌లో నకిలీ విత్తనాలు అమ్మిన వారిని నిలదీస్తే పోలీసులు దారుణంగా కొట్టి కాల్పులు జరిపారు. రైతే దేశానికి వెన్నెముకని చెప్పే పాలకులు రైతుల వెన్నులు విరిగేట్లు లాఠీలతో చావబాదడం న్యాయమా?

ఆత్మకూరు కె.రామారావు

## ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

ఉపాధ్యాయ లోకం గందరగోళమయ్యే ఆకస్మిక నిర్ణయాలను ప్రభుత్వం ఇటీవల తీసుకొంటున్నది. పని చేసే చోట నివాసం లేని ఉపాధ్యాయులకు ఆరు ఇంక్రిమెంట్ల కోత వంటి బెదిరింపులు చేయడం సబబుకాదు. జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో హైస్కూల్స్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ రాత్రి తొమ్మిది గంటల వరకు పాఠశాలలో వుంటున్న ఉపాధ్యాయులున్నారు. పాఠశాలల పని వేళలు పూర్తయిన తర్వాత రకరకాల సర్వేలతో ఉపాధ్యాయుల సమయమంతా గడిచిపోతోంది. బాధ్యతలు పెరిగినా ఈ యేడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షా ఫలితాల శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు శ్రమించారు. ఉపాధ్యాయుల సేవలు గుర్తించకుండా ప్రభుత్వం వీరి పట్ల వ్యతిరేక ధోరణి ప్రదర్శించడం తగదు.

ఆత్మకూరు వి.గోవిందయ్య

## పుస్తకాల పంపిణీలో ప్రభుత్వ వైఫల్యం

ఈ యేడాది కూడా పాఠ్య పుస్తకాలు సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యింది. పాఠ్య పుస్తకాల కొరత మూలంగా విద్యార్థులు

## జనవాణి

పలు ఇబ్బందులకు లోనవుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే పుస్తకాలను పంపిణీ చేయాల్సింది పోయి ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి తేలేదంటే ప్రభుత్వ వైఫల్యం అర్థం చేసుకోవచ్చు. ఇంకా పాతికేళ్ల క్రితంలా విద్యా సంవత్సరం ప్రారంభమైన ఎప్పటికో పాఠ్యపుస్తకాలు మార్కెట్‌కు పంపడమేమిటి? ప్రభుత్వ వైఫల్యం వల్ల విద్యార్థుల తోపాటు తల్లితండ్రులు కూడా పుస్తకాల కోసం దుకాణాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

నెల్లూరు ఎం.అరుణకుమారి


## తీర్మానాన్ని తుంగలో తొక్కారు

నెల్లూరు విజయమహల్ గేటు వద్ద కట్టిన బాక్స్‌టైప్ బ్రిడ్జికి 'స్వర్గీయ పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి' పేరు పెట్టాలని 1999 సంవత్సరం అక్టోబర్ 23తేది జరిగిన మునిసిపల్ సమావేశంలో తీర్మానించారు. కాని ప్రస్తుత పాలక వర్గం ఆ తీర్మానాన్ని తుంగలోతొక్కింది. జూన్ 30తేది జరిగిన మునిసిపల్ సమావేశంలో ఎన్టీఆర్ బ్రిడ్జిగా పేరు పెట్టాలని, పాత తీర్మానం చేసిన పాలక

తరువాయి 10వపేజీలో


శ్రీరామ ఆప్టికల్స్ వారి

నూతన షోరూమ్



- అన్ని రకముల కొత్త మోడల్స్ ఫ్రేములు అత్యాధునిక టెక్నాలజీతో తయారైన గ్లాసులు, అన్ని రకముల కూలింగ్ గ్లాసులు
- బరువు గల గ్లాసులకు బదులు తేలికపాటి గ్లాసులు
- లావుగల (హైపవర్) గ్లాసులకు బదులు పలుచటి అద్దాలు.
- కంప్యూటర్ ఆపరేట్ చేసే వారికి మరియు డ్రైవింగ్ చేసే వారికి కంటికి శ్రమ లేకుండా చేయు యాంటీ రిఫ్లెక్షన్, ఇ.యం.ఐ. గ్లాసులు మా వద్ద లభించును.
- కంప్యూటర్‌చే కంటి పరీక్షలు చేయబడును. జపాన్ వారి ఆటోరిఫ్రాక్టర్‌చే మీ కంటి అద్దములు బిగించి ఇవ్వబడును.

లెన్స్ & టెక్నాలజి

ట్రంకురోడ్డు, శ్రీరామ ఆప్టికల్స్ ప్రక్కనందు,

నెల్లూరు. ఫోన్:5515557

## నెల్లూరు సంగతులు

# పైసలిస్తేనే ఫైల్లకు కాళ్లు

నెల్లూరు మండల రెవిన్యూ కార్యాలయంలో ఏ చిన్న పని జరగాలన్నా ముడుపులు ముట్టచెప్పాల్సి వస్తున్నదని అలజడిగా వుంది. ఇంటి నివేశనస్థలాలు, ఆస్తుల ధ్రువీకరణ పత్రాలు, పట్టాదారు పాసు పుస్తకాలు, రేషన్ షాపులకు సరకులు, ఆపద్బంధు పథకాల్లో దేని మంజూరుకైనా మామూళ్లు ఇవ్వనిదే పనులు కావడం లేదట. లీగల్ హెయిర్ సర్టిఫికేట్ల జారీ, ఎన్.ఓ.సీల జారీ, పొసెషన్ సర్టిఫికేట్ల జారీకి వెయ్యి నుంచి

### ఎమ్మార్వో ఆఫీసులో అక్రమాల కాపురం

రెండువేల వరకువసూ లు చేస్తున్నారట. రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పట్టాదారు పాసుపుస్తకాల జారీ, వాటిలో మార్పు చేర్పులకు వెయ్యి రూపాయలు; పనికి ఆహార పథకం బియ్యం రిలీజ్ ఆర్డర్ జారీకి కూడా 500 రూపాయలు తీసుకొంటున్నారు. వెంగళరావు నగర్‌కు చెందిన రమణమ్మ అనే మహిళ తన భర్త ప్రమాదవశాత్తు చనిపోతే ఆపద్బంధు పథకం క్రింద సాయం కోసం మూడు నెలల క్రిందట మండల రెవిన్యూ కార్యాలయంలోదరఖాస్తు చేసుకొన్నది. ఎన్ని సార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయింది. ఐదు వేల రూపాయలిచ్చాక అడ్డంకి లేకుండా మంజూరీ జరిగిపోయింది. నివేశన స్థలం, గులాబీ రంగు కార్డు జారీ సమయంలోనూ ఐదు వందల రూపాయలు తీసుకొంటున్నారు. కులధృవీకరణ, ఆదాయం, స్థిరనివాసం సర్టిఫికేట్లు ఇవ్వను పట్టణ వీఏటలు బాగా డబ్బులు గుంజుతున్నారు. లంచాలమయమైన రెవిన్యూ కార్యాలయాన్ని సంస్కరించే వారు కనపడటం లేదు.

### సైకిల్ ప్రయాణ షష్టిపూర్తి సభ

సంఘ సేవకుడు గండవరపు సేతురామిరెడ్డి సైకిల్ ప్రయాణ షష్టిపూర్తి సభ 6తేది సాయంత్రం నర్తకి సెంటర్‌లో జరుగుతోంది. గండవరపు సేతురామిరెడ్డి స్వయంగా పాల్గొనే సైకిల్ ర్యాలీ అనంతరం జరిగే బహిరంగ సభకు గోమతి కాలేజి ప్రిన్సిపల్ ఎం.పట్టాభిరామిరెడ్డి అధ్యక్షత వహిస్తారు. శాంతాబయోటెక్నిక్స్ ఎమ్డి కె.వి.వరప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా

తొరవ 11వపేజీలో



కావలి మైనర్ బాలిక తస్లీమబాను హత్యోదంతంపై నెల్లూరు పర్యటన రాష్ట్ర మానవహక్కుల కమీషన్ సభ్యులు జస్టిస్ హనుమంతప్పకు వినతిపత్రం ఇస్తున్న జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు హుస్సేనీ, వసీం, నిర్మలమ్మ, తదితరులు.

# పాత పాపాలకు సమాధి కట్టేశారా?

### ఎల్ఐసి ఆన్‌లైన్ వైఫల్యం

జీవిత బీమా సంస్థ మహా గొప్ప ప్రచారం చేసి మూడేళ్ల క్రితం నెల్లూరులో వినియోగదారుల పాలసీ చెల్లింపులకు ప్రారంభించిన ఆన్‌లైన్ పథకం విఫలమయ్యింది. దేశంలోని ఏ ప్రాంతంలోని పాలసీదారులైనా తమ పాలసీ ప్రారంభించిన బ్రాంచిలోనే పాలసీ చెల్లించుకొనే సౌలభ్యం కోసం ఆన్‌లైన్ పథకం ప్రారంభించారు. కొన్నాళ్లు సజావుగానే నడిచిన ఈ పథకం గత ఏడాది నుంచి విఫలమయ్యింది. నెల్లూరు పట్టణంలోని ఒక

### బూడిదరోడ్లు ఫైళ్ల మాయం కథ కంచికేనా?

బ్రాంచీ నుంచి మరో బ్రాంచిలోని ఆన్‌లైన్ కనెక్షన్ లైన్లు కూడా ప్రస్తుతం పని చేయడం లేదు. నెల్లూరు పొగతోటలోని ఎల్ఐసి బ్రాంచి కార్యాలయానికి వెళ్లి బృందావనం బ్రాంచిలోని పాలసీ తాలుకు డబ్బులు చెల్లిస్తామంటే లైన్లు పనిచేయడం లేదంటారు. బృందావనం బ్రాంచిలో అయితే లైన్లు పనిచేయడం లేదని బోర్డు పెట్టేసివున్నారు. ఎల్ఐసి మెయిన్ ఆఫీసు వున్న దర్గామిట్టలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతోంది. గతంలో వినియోగదారులు వేరే బ్రాంచీలకు ఆన్‌లైన్‌లో చెల్లించిన చెల్లింపులు తమ ఖాతాలో పడలేదని వినియోగదారులకు తాఖీదులందుతున్నాయి. దేశంలోనే పాలసీలు చేయించడంలో మొదటి స్థానంలో వున్న నెల్లూరు ఎల్ఐసి డివిజన్ కోట్లాది రూపాయల లాభాలార్జిస్తూ కూడా తన ఆన్‌లైన్ వ్యవస్థను అబందరగా నిర్వహిస్తూ లక్షలాది వినియోగదారులను ఇబ్బంది పెట్టడం భావ్యమా?

### మానవహక్కుల కమీషన్ ముందు తస్లీమా కేసు

కావలిలో కిరాతకంగా హత్యకు గురైన మైనర్ బాలిక తస్లీమా బాను కేసు వివరాలను జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ - రాష్ట్ర మానవహక్కుల కమీషన్ దృష్టికి తీసుకెళ్లింది. మానవహక్కుల కమీషన్ సభ్యులు జస్టిస్ ఎ.హనుమంతప్ప, జస్టిస్ ఎన్.సుబ్బరాజులను మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.ఎ.ఎం.హుస్సేనీ నేతృత్వంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో కలసిన బృందం - కేసు వెనుక దాగిన విషయాలన్నీ 20 నిమిషాల పాటు వివరించారు. కేసు వ్యవహారమై వివిధ వార్తాపత్రికల్లో వచ్చిన వార్తలు, బాలిక తల్లిదండ్రులు అధికారులకు పంపిన వినతి పత్రాలు, ప్రజాసంఘాల అభ్యర్థనల నకళ్లు న్యాయమూర్తులకు అందించారు. మే13తేది తస్లీమా మృతదేహం వంటిపై గుడ్డలు లేకుండా పడి వుండిందని, రైల్వే పోలీసులు, ప్రభుత్వాస్పత్రి డాక్టర్లు రాజకీయ నాయకుల వత్తిడితో హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించే చేతులు దులుపుకొన్నారని ఆరోపించారు. తస్లీమా గ్యాంగ్‌రేప్‌కు గురై ఆ తర్వాత హత్య చేయబడిందని ఇది జరిగి 49రోజులైనా ఈ కేసులో ఇంత వరకు ఎవర్నీ అరెస్ట్ చేయలేదని న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోలీసుల వైఖరి విచిత్రంగా వుందని

తొరవ 11వపేజీలో

# అటు మట్కా - ఇటు గుట్కా

### పోలీసు చెమ్మ చెక్క

మట్కా ఆటను, గుట్కా విక్రయాలను నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా ఆచరణలో అవి ఘోరంగా విఫలమయ్యాయి. మట్కా, గుట్కా నెల్లూరులో జోరుగా సాగుతున్నాయి. తమ వునికిని చాటడానికి అన్నట్లు పోలీసులు అప్పుడప్పుడు దాడులు జరిపి ఒకరిద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి చేతులు దులుపుకుంటున్నారు. మట్కా ఆట, గుట్కా విక్రయాల్లో ప్రముఖ పాత్ర వహించే వ్యక్తులను అరెస్ట్ చేయడంలో పోలీసులు విఫలమవుతున్నారు. పట్టణంలోని గిడ్డంగివీధి, కొరడావీధి, మండపాలవీధి, ములుమూడి బస్టాండ్, కోటమిట్ట, పెద్ద బజార్, సంతపేట ప్రాంతాలలో మట్కా జోరుగా సాగుతూంది. ప్రతినిత్యం మూడు నుంచి ఐదు లక్షల రూపాయల మేర మట్కా జరుగుతోంది. చెన్నై నుండి కొందరు వ్యక్తులు నెల్లూరులోని మట్కా బీటర్లతో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఏదైనా సమస్యలు వుత్పన్నమైనప్పుడు పై స్థాయి పోలీసు అధికారులతోనే సమస్యలు పరిష్కరించుకొంటున్నారు. మట్కా పరిస్థితి ఇలా వుంటే గుట్కా పరిస్థితి మరోరకంగా వుంది. పట్టణంలోని ప్రతి బంకులో గుట్కా ప్యాకెట్లు బహిరంగంగా విక్రయిస్తూనే వున్నారు. గుట్కా నిషేధించక ముందు రెండు రూపాయలకు అమ్మే గుట్కా ప్యాకెట్ ప్రస్తుతం మూడు రూపాయలమ్ముతున్నారు. చెన్నై నుంచి లారీల్లో, రైళ్లలో సీజన్ బాయిస్ ద్వారా గుట్కాలు అలవోకగా తెచ్చేస్తున్నారు. స్టోన్‌హౌస్‌పేటకు చెందిన ఇద్దరు వ్యాపారులు గుట్కా వ్యాపారంతో లక్షలాది రూపాయలు ఆర్జించారట. చెన్నై నుంచి వచ్చే పార్శిల్ వ్యాన్లలో సామాన్ల క్రింద గుట్కా ప్యాకెట్లు పెట్టి రవాణా చేస్తున్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ రెడ్డి స్వయంగా పట్టణంలో గుట్కాలు పట్టుకొన్న తర్వాత కూడా వీటి విక్రయాన్ని పోలీసులు ఆపలేక పోతున్నారు.


రాజీలేని శిక్షణ | స్థాపితం : 1993 | అత్యుత్తమ ఫలితాలు

మాగుంటవారి ఆశయాలకనుగుణంగా కావలి పట్టణంలో డిగ్రీ కళాశాలలో అత్యధిక ఫలితాలతో అగ్రగామిగా నిలిచిన సంస్థ



M.S.R. డిగ్రీ కళాశాల

(Affiliated to S.V. University) కావలి - ఫోన్ : 234181

యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన మా విద్యార్థులు

మొదటి సంవత్సరం

M. LATHA H.T.No. 303071724
Maths - 150/150 Practical
Physics - 87/100 42
Chemistry - 89/100 46
Total - 410

Md. Hameed H.T.No. 303071026
Maths - 150/150 Practical
Physics - 89/100 43
Chemistry - 80/100 46
Total - 408

K. RAMESH H.T.No. 303071717
Maths - 15/150 Practical
Physics - 83/100 39
Chemistry - 90/100 46
Total - 408

రెండవ సంవత్సరం

M. ARUNA KUMARI
Maths - 150/150 Practical
Physics - 88/100 45
Chemistry - 97/100 48 } 95%
Total - 428

మా కళాశాలలో వున్న కోర్సులు

B.Sc. :
Maths, Electronics, Computer Science (E.M.)
Maths, Physics, Computer Science (E.M.)
Maths, Statistics, Computer Science (E.M.)
Micro-Biology, Bio-Chemistry, Chemistry (E.M.)
Bio-Tech., Botany, Chemistry (E.M.)

B.Com. :
B.Com. Computer Applications (E.M.)

Other Courses
B.Sc.: Maths, Physics, Chemistry (T.M & E.M)
Botany, Zoology, Chemistry (T.M & E.M)

Separate Hostel Facility available for Men & Women students.

అడ్మిషన్లు జరుగుచున్నవి

Principal & Management

## జిల్లా వార్తలు



జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పీడతాపోలూరులో బూట్లు వేసుకొని దుక్కిదున్నుతున్న సమాచార శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.

# చల్లారని 'నీళ్ల' పగలు

దగదర్తి మండలం చెన్నూరు మజరా తిమ్మారెడ్డిపాళెం గ్రామంలో నాలుగేళ్ల క్రితం నీటి పంపిణీ విషయంలో రేగిన చిన్న గొడవ నలుగురి ప్రాణం తీసింది. గ్రామంలో ఆరని కక్షల చిచ్చును రాజేసింది. కొడవలూరు మండలం రామన్నపాళెం గేటు దగ్గర బుధవారం దారుణహత్యకు గురైన చిన ఓబులరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి హత్యలకు ఈ నీటి వ్యథే కారణం. 1999 సెప్టెంబర్ 2తేది పైపుల ద్వారా నీరు పారించుకొనే వ్యవహారంలో గ్రామంలో స్వల్ప గొడవ జరిగింది. పలుకూరు పెద ఓబులురెడ్డి, చిన ఓబులురెడ్డి ఒక వర్గానికి నాయకులైతే; మరో వర్గానికి పల్లాల బాలిరెడ్డి, పల్లాల సుధాకర్‌రెడ్డి నాయకులు. ఈ గొడవల్లో బాలిరెడ్డి వర్గం గ్రామం వదలి వెళ్లిపోయింది. ఆ తర్వాత 2001సంవత్సరం డిసెంబర్ 7తేది తిమ్మారెడ్డిపాళెంలో పి.పెద ఓబులురెడ్డిని పల్లాల బాలిరెడ్డి వర్గం హత్య చేసింది. దానికి ప్రతిగా జరిపిన హత్యాకాండలో పల్లాల సుధాకర్‌రెడ్డి 2002 ఆగష్టు 27తేది దొంతాలి సమీపంలో హత్యకు గురయ్యాడు. ఈ కేసుల విచారణలో భాగంగా బుధవారం కోవూరు కోర్టుకు హాజరయ్యేందుకు బయలుదేరిన చిన ఓబులరెడ్డి వర్గీయులు 14మందిలో 12 మంది బస్సులో బయలుదేరగా; పలుకూరు చిన ఓబులురెడ్డి, కె.వెంకటేశ్వర్లు హీరోహోండాపై బయలుదేరారు. వీరిని మహేంద్ర జీపులో అనుసరించిన ప్రత్యర్థి వర్గం రామన్నపాళెం వద్ద జీపుతో ఢీకొట్టి, ఆ తర్వాత వేటకొడవళ్లతో హత్య చేసి అల్లూరు వైపు జీపు వేసుకొని వెళ్లి పొలాల్లో వదలి పారిపోయారు. ఎస్పీ సంఘటన జరిగిన కొద్దిసేపటికే సంఘటనా స్థలానికి వెళ్లారు. పాపస పిసమాల కొండారెడ్డి, కొండారెడ్డి, పెదపూల కొండారెడ్డి, రామ్మూర్తిరెడ్డి, అంకిరెడ్డి, బాలిరెడ్డి, మాల్యాద్రిరెడ్డిలపై కోవూరు పోలీస్ స్టేషన్‌లో ఈ హత్య వ్యవహారంలో కేసు నమోదు అయ్యింది. కిరాయి హంతకులను ఈ హత్య కోసం వినియోగించారంటున్నారు. పోలీసు జాగిలాలు గురువారం సంఘటనా స్థలానికి వచ్చాయి.

### నాలుగేళ్లలో నలుగురు హత్య

### జన్మభూమి సభలో కొమ్మి వీరంగం

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు గారికి తానింకా ఎమ్మెల్యేగానే వున్న భ్రమలో మునిగి తేలుతుంటారు. అధికారులపై స్వారీ చేస్తుంటారు. జన్మభూమి సభలను సర్పంచ్ నిర్వహణలో మాత్రమే జరపాలని ప్రభుత్వ ఉత్తర్వు. కాని ఆత్మకూరులో జరిగే ప్రతి గ్రామ సభలోనూ ఆయనదే పెత్తనం - ఇది తమ ప్రభుత్వం జరిపే కార్యక్రమం కాబట్టి తన పార్టీ వారు మాత్రమే గ్రామసభలకు అర్హులని దబాయిస్తున్నాడు. ఆ కోవలేనే సోమశిల గ్రామంలో వీరంగం సృష్టించారాయన. వేదికెక్కి, ప్రజల సమస్యలు వివరించబోయిన కోమటిల సర్పంచ్‌పైన, ఆమె అనుచరులపైన విరుచుకపడ్డారు. జన్మభూమి కార్యక్రమం తెలుగుదేశం కార్యక్రమమని; సర్పంచ్‌ను వేదికపై నుంచి లాగిపారెయ్యమని ఎస్ఐను ఆదేశించడంతో పాటు, నోడల్ అధికారిని బెదిరించారు. ఇక్కడి అధికారుల చేత కాకుంటే నెల్లూరు నుంచి ఎస్పీకి చెప్పి 20మంది ఎస్ఐలు, 10మంది సిఐలను పిలిపించి ఈ కార్యక్రమం పూర్తిచేయిస్తాన న్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెల్లూరు ఎంపీ డాక్టర్ రాజేశ్వరమ్మ 'కొమ్మి' వీరంగాన్ని ప్రేక్షకురాలిలా చూస్తూ వుండిపోయారు. గ్రామంలో నీటి సమస్యకు విద్యుత్ కోతే కారణమని సర్పంచ్ శంకరమ్మ చెప్పడంతో లక్ష్మయ్యకు కోపం వచ్చి వీరంగం సృష్టించారు. ఈ ఘటన తర్వాత మండలంలో భారీ బందోబస్తుతో జన్మభూమి గ్రామ సభలు జరుగుతున్నాయి.

### హాస్పిటల్ కోసం స్థల దానం

కోవూరు మండలం గంగవరం గ్రామంలో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గ్రామస్తులు జి. మాధవరావు, రామక్రిష్ణప్రసాద్ 40అంకణాల స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. తమ తల్లి వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం ఈ స్థలాన్ని ఇచ్చారు. స్థల దానానికి సంబంధించిన పత్రాలను కోవూరు ఎమ్మార్వో వెంకట సుబ్బయ్యకు జూన్25తేది అందించారు.

# రక్షక్ - ప్రజా భక్షక్

కావలి పోలీసు శాఖలో తేలికగా డబ్బులు సంపాదించాలనుకునే వారు ఎక్కువ. వీరంతా పోటీలుపడి ట్రాఫిక్‌లో డ్యూటీలు వేయించుకోవడం ఆనవాయితీగా మారింది. దీనికి కారణం కొత్తగా పోలీస్‌శాఖలో ప్రవేశపెట్టిన 'రక్షక్'; మొబైల్ టీంలో ట్రాఫిక్ పోలీసులకు డ్యూటీలు వేస్తున్నారు. వీరు కావలి పట్టణంలో బోర్లు వేసుకునే ప్రజల ముక్కుపిండి లంచాలు వసూలు చేస్తున్నారు. కావలిలో నీరు అడుగంటిపోగా నీటికి ఇబ్బందిపడుతూ ప్రజలు వాన కోసం ఎదురుచూస్తున్నారు. గత ఐదేళ్లుగా ఏ యేటికాయేడు ఈ సమస్య పెరుగుతుండటంతో, పట్టణంలోని చాలా ప్రాంతాలలో బోర్లపైన ఆధారపడటం మామూలైపోయింది. ప్రస్తుతం బోరు వేయించుకునే వ్యక్తి దీన్ని వేయించుకొనే ఖర్చుతోపాటు 'రక్షక్' పోలీసులకు అదనపు 'సుంకం' కూడా చెల్లించాల్సి వస్తున్నది. ఇరుకుగా వీధులుండే కావలిలో బోర్లు వేయాలంటే, రాత్రిపూట వేయించాల్సిందే. ఇదే 'రక్షక్' జట్టుకు మంచి అవకాశంగా మారింది. పట్టణంలో ప్రతిరోజూ కనీసం పది చోట్ల రాత్రిపూట బోర్లు వేస్తున్నారు. ఇలా బోరు వేసే వారి దగ్గరకు వెళ్లి, రాత్రిపూట ప్రజలకు నిద్రా భంగం కలిగిస్తున్నారని చెప్పి వారి నుండి 300 నుండి 500రూపాయల వరకు రక్షక్ బృందం వసూలు చేస్తున్నది. పట్టణంలో ఏ మారుమూల సందులోనయినా రాత్రిపూట 'బోరు' వేస్తున్నట్లు తెలియగానే 'రక్షక్' టీం అక్కడ

### కావలి పోలీసు దాదాగిరి

తరువ 12వపేజీలో

# తెలుగు డప్పు - మంత్రి మెప్పు

ఇందుకూరుపేట మండలం డేవిస్‌పేట, కొత్తూరు గ్రామాల్లో మంత్రి చంద్రమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన 19వ విడత జన్మభూమి ప్రారంభోత్సవ సభల్లో కేవలం ప్రభుత్వ పథకాల ఆర్భాటమే తప్ప ప్రజా సమస్యలకు తావులేని పరిస్థితిగా ముగిసింది. డేవిస్‌పేటలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికిగాను చిన్న పంచాయితీ డేవిస్‌పేటకు 270మరుగుదొడ్లు మంజూరు చేసిందని, గ్రామంలో ఎంత మంది కట్టించారని అడగడంతో, మహిళల్లో ఒకరు లేచి గత సంవత్సరం తాను మరుగుదొడ్డి కట్టించుకుంటానని అడిగితే ఇప్పటి వరకు అధికారులు పట్టించుకోలేదంటు ఆరోపించగా కేవలం ముగ్గురు మహిళలు మాత్రమే తాము ఈ మరుగుదొడ్లు కట్టించుకొన్నట్లు చెప్పారు. మంత్రి ఈ సమాధానానికి ఏమీ తోచక తత్తర బిత్తరయ్యారు. వెంటనే అర్జీ రాసివ్వమని ఆ మహిళను కోరారు. అదే సమయంలో మరో వృద్ధ మహిళ లేచి తాగునీటి కోసం తాము ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పడంతో మీ జగదేవిపేట గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో పరిష్కరిస్తానని, గ్రామానికి నీటి పథకం మంజూరు చేస్తామని మంత్రి సోమిరెడ్డి సమాధానం చెప్పారు. గ్రామంలోని మిక్స్‌డ్‌కాలనీలో నీటి పథకం కావాలని మరో మహిళ ప్రశ్నించడంతో మంత్రి సోమిరెడ్డి మరోసారి ఉలికిపాటుకు గురయ్యేలా చేసింది. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంఘాల ఏర్పాటుకు నిర్ణయించిందని ఇందులో భాగంగా ప్రతి 1000 మంది రైతులకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించిందని చెబుతుండగా, అక్కడే వున్న మండల వ్యవసాయాధికారి లేచి వెయ్యిమంది రైతులు కాదు వెయ్యి హెక్టార్ల భూమికి ఒకరు అని వివరణ ఇవ్వడంతో మంత్రి అదే విధంగా చెప్పారు. కొత్తూరులో జరిగిన జన్మభూమిలో ఎక్కువ శాతం వృద్ధులు మహిళలు, పురుషులు పింఛన్ల కోసం అర్జీలు మంత్రికి ఇవ్వడం, డేవిస్‌పేటలో

### జన్మభూమి సభలతీరు

తరువ 7వపేజీలో


## శుభాకాంక్షలు



షేక్ మస్తాన్ సాహెబ్
M.A., M.Ed.,
హెడ్మాస్టర్, M.M.L.W.O. హైస్కూల్
తలుపూరు - సైదాపురం (మండలం)

మీరు వెలిగించిన విద్యా దీపాలు
దేదీప్యమానంగా వెలుగుతున్నాయి.
మీరు పెంచిన సాహితీవనాలు
సారస్వత సౌరభాలను విరజిమ్ము తున్నాయి.
మీ చేతిలో ప్రాణం పోసుకున్న మట్టిబొమ్మలం
మీ ఆశయాల బాటలో నడుస్తున్నాం
నేటి మా జీవితం - మీ వరప్రసాదితం

"గురుసాక్షాత్ పరబ్రహ్మ" అన్న ఆర్యోక్తికి సజీవ నిదర్శనమై, ఎందరికో మార్గదర్శనం చేసిన మీ జీవితం మాకందరికీ ఆదర్శం. 37ఏళ్ల ఉపాధ్యాయ వృత్తిలో అలుపెరుగని రీతిలో విద్యాదానం చేసిన మీరు, పదవీ విరమణ చేసిన సందర్భంగా, మీ భావి జీవితం సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకుంటూ...

మీ శిష్యుడు
సి.హెచ్.నాగేశ్వరరావు

# నెల్లూరు పట్టణం

## చంద్రమోహన్‌రెడ్డి

రాష్ట్ర సమాచారశాఖా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో రోజా హైదరాబాదు వెళ్లారు; తిరిగి రేపు రాత్రికి అక్కడ రైలెక్కుతారు. అప్పటి నుంచి 14తేది వరకు జిల్లాలోనే వుంటారు. మంత్రి గారికి ఇంట్లో కంటే రైల్లోనే నిద్ర బాగా పట్టేట్లుంది - చూస్తుంటే!

## బార్ అసోసియేషన్ కార్యదర్శిగా అజయ్

పోటాపోటి ప్రచారాల మధ్య ఈ రోజు (4తేది) ప్రతిష్టాత్మకంగా జరిగిన నెల్లూరు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కార్యదర్శిగా కె. అజయ్‌కుమార్ ఎన్నికయ్యారు. న్యాయవాదుల్లో అజయ్‌కుమార్ చాలా చురుకైన వ్యక్తి. సీనియర్ న్యాయవాదులు డి. హనుమంతరావు, వి.వి. రమణారెడ్డి ఆయన్ను బలపర్చారు.

## ఇద్దరు ఇంజనీర్ల సస్పెన్షన్

సోమశిల ప్రాజెక్ట్ ముంపు ప్రాంత భూసేకరణలో అవినీతికి పాల్పడిన డి.ఇ. కృష్ణమూర్తి, ఎ.ఇ. గోపాలరెడ్డిలను రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. 2001 సంవత్సరంలో జరిగిన భూసేకరణలో ఈ ఇద్దరు అధికార్లపై వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ శాఖ విచారణ జరిపింది. అవి నిజమని తేలడంతో ప్రభుత్వం ఈ చర్య తీసుకొన్నది.

## తోటకూర కోసం వెళ్లి ప్రాణాలు పోగొట్టుకొంది

నెల్లూరు ఎసి కూరగాయల మార్కెట్ ముందు, రోడ్డుపై తోటకూర కొనుగోలు చేస్తున్న ఒకమహిళ ప్రమాదవశాత్తు ఆర్టీసి బస్సు క్రింద పడి ప్రాణాలు పోగొట్టుకొంది. ఈ రోజు (4తేది) ఉదయం ఆరేడు గంటల మధ్య రోడ్డుపై అమ్మే తోటకూరను వంగి కొనుగోలు చేస్తున్న ఈదగాలికి చెందిన పెంచల మ్మను ఆ దారిన వెళ్తున్న ఒక రిక్షా ఢీ కొట్టింది. దీంతో ఆమె రోడ్డుపై పడిపోయే సరికి అప్పుడే మైపాడు నుంచి వస్తున్న ఆర్టీసి బస్సు తలపైకి ఎక్కడంతో తల నుజ్జు నుజ్జయ్యింది.

## ఎయిడ్స్ అంటించిన భర్తపై ఫిర్యాదు

తనకు ఎయిడ్స్ రావడానికి తన భర్తే కారకుడని ఓ యువతి నెల్లూరు తరప పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాలాజీనగర్‌కు చెందిన బిఎస్సీ గ్రాడ్యుయేట్ అయిన యువతికి, ప్రకాశం జిల్లాకు చెందిన ఒక వ్యాపారస్తునితో ఆరు నెలల క్రితం వివాహమయ్యింది. యువతి గర్భం దాల్చినప్పటి నుంచి బలహీనంగా వుండడంతో రక్తపరీక్ష జరుపగా హెచ్‌ఐవి పాజిటివ్‌గా రిపోర్ట్ వచ్చింది. దీంతో అబార్షన్ చేయించుకొన్న ఆ యువతి, తన భర్త మూలంగానే తనకు హెచ్‌ఐవి సోకిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై ఎటువంటి చర్యలు తీసుకోవాలో తెలియక పోలీసులు మల్లగుల్లాలు పడుతున్నారు.

## ప్రవీణ్‌కు బెడ్‌రెస్ట్

మాజీ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు; వ్యంగ్య సంభాషణా చతురుడు; రాజకీయ ప్రతిష్ట కోసం ఇల్లు, వల్లు గుల్ల చేసుకున్న యువకుడు; గేలి పట్టించడానికి ఎవరూ దొరకనప్పుడు తనపై తాను జోక్‌లు వేసుకొని సంబరపడే సి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి - కాలు ఫ్యాక్చరై బెడ్‌రెస్ట్‌లో వున్నాడు. మడిమ తిప్పని రాజకీయ వీరుడిగా వుండాలన్నది ప్రవీణ్ అభిలాష; ఇప్పుడా మడిమే విరిగింది. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాము.

## కుక్కకాటు వ్యాక్సిన్ల కొరత

కుక్క కరిస్తే వేసే వ్యాక్సిన్ నెల్లూరు పెద్దాస్పత్రిలో లేకపోవడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కుక్క కరిస్తే వేసే ఎఆర్‌వి వ్యాక్సిన్ల కోసం పెద్దాస్పత్రికి ప్రతినిత్యం 20మంది వస్తారు. గత రెండు నెలలుగా పెద్దాస్పత్రిలో వ్యాక్సిన్ లేకపోయేసరికి ప్రైవేటు ఆస్పత్రుల్లో 400రూపాయలు వెచ్చించి వేయించుకోవాల్సి వస్తుంది. పెంట్రల్ డ్రగ్ స్టోర్‌లో ఎఆర్‌వి వ్యాక్సిన్ల కొరత తీవ్రంగా వుంది.

## స్మశాన స్థలం కొనొద్దు

నెల్లూరు పాదలకూరు రోడ్డులోని ప్రగతినగర్ చెరువువానుకొని వున్న ఒకటిన్నర ఎకరా స్మశాన స్థలాన్ని ఎవరూ కొనుగోలు చేయవద్దని స్మశాన పరిరక్షణ సమితి ప్రజలను అభ్యర్థించింది. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సమితి సభ్యులు మాట్లాడుతూ డైకస్‌రోడ్డు, లిక్విర్యాకాలనీ, ప్రగతినగర్, సుజాతమ్మకాలనీ, వెంగళరావునగర్, సంజయ్‌గాంధీనగర్ ప్రజానీకం ఈ స్మశానాన్ని వాడుకొంటుండగా మునిసిపాలిటీ 24లక్షలు వెచ్చించి కొనుగోలు చేస్తామనడం విచిత్రంగా వుందని ఆరోపించారు.

## గురువుకు ఏనుగు అంబారిపై ఊరేగింపు

పూర్వకాలంలో రాజులు ఏనుగు అంబారిపై ఎక్కి ఊరేగేవారు. ఈ ఊరేగింపును ఆ రోజుల్లో గొప్పగా చెప్పుకొనేవారు. ఈ హైటెక్ యుగంలోనూ ఏనుగు అంబారిపై ఓ గురువును ఊరేగించిన ఘనత కలిచేడు, తలుపూరు గ్రామస్తులకు దక్కింది. ఇటువంటి అరుదైన గౌరవాన్ని దక్కించుకొన్న వ్యక్తి సైదాపురం మండలం తలుపూరు మైకా కార్మిక సంక్షేమ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ షేక్. మస్తాన్ సాహెబ్. జిల్లాలో వేలాది మంది ఉపాధ్యాయులున్నా మస్తాన్ సాహెబ్ తీరే వేరు. ఆయన ఎక్కడ పనిచేస్తే అక్కడ గ్రామస్తుల్లో ఒకరై పోయేవారు. వారి కష్ట సుఖాలు, మంచి చెడ్డలు అన్నీ తానై చూడడంతో పాటు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించడం ఆయన ప్రత్యేకత. అల్లూరు నియోజక వర్గం చెన్నారాయునిపాళెంలో పుట్టిన మస్తాన్ సాహెబ్ 1964సంవత్సరంలో టీచర్ వృత్తి చేపట్టి సాల్ట్ గోగులపల్లిలో కొన్నాళ్లు పనిచేశారు. 1967 నుంచి రిటైరయ్యే వరకు ఆయన తలుపూరు, కలిచేడు గ్రామ హైస్కూళ్లలోనే పని చేశారు. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా వృత్తిలో చేరి డబుల్ ఎం.ఏ.తో పాటు ఎం.ఇ.డి. చేసిన ప్రజ్ఞాశాలి. పిల్లలలో వుండే సృజనాత్మకత అట్టే కనిపెట్టి విద్యగల ఈ మాస్టర్ ఇచ్చిన సలహా మూలంగా ఎందరో విద్యార్థులు ఉన్నత స్థాయిల్లో స్థిరపడ్డారు. లెక్కలేనన్ని సార్లు



పదవీ విరమణ చేసినా సైదాపురం మండలం తలుపూరు హైస్కూల్ హెడ్మాస్టర్ షేక్. మస్తాన్ సాహెబ్‌ను ఏనుగు అంబారిపై పుష్పకిరీటధారణ చేసి వూరేగిస్తున్న శిష్య బృందం.

ఉత్తమ ఉపాధ్యాయ, ఉత్తమ జనాభా గణాంక నిపుణుడిగా ప్రభుత్వ అవార్డులందుకొన్న మస్తాన్ సాహెబ్ మాటకు కలిచేడు, తలుపూరులలో తిరుగులేదంటే అతిశయోక్తి కాదు. అందుకే జూన్ 30తేది పదవీ విరమణ చేసిన మస్తాన్ సాహెబ్ అభినందన సభ గ్రామంలో జాతరను తలపింపజేసింది. సుదూర ప్రాంతాల్లోని ఆయన శిష్యులు వందలాదిగా తరలివచ్చి ఆయనను ఏనుగు అంబారి ఎక్కించి శాలువాలు, పూమాలలతో ముంచెత్తి తమ అభిమానం చాటుకొన్నారు. ఈ మధ్యకాలంలో గురువులకు జిల్లాలో ఇంతటి సత్కారం జరగడం ఎక్కడా వినలేదు - కనలేదు. ఈ అరుదైన గౌరవాన్ని పొందిన ఆ గురువుకు మా అభినందనలు.

## త్వరలో పంచాయితీ కార్యదర్శుల ఎంపిక

జిల్లాలో పంచాయితీ కార్యదర్శుల పోస్టులకు వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించి అత్యధిక మార్కులు వచ్చిన వారితో మెరిట్ లిస్ట్ తయారు చేస్తామని కలెక్టర్ అనంతరాము చెప్పారు. ఇటీవల ఈ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించిన విషయం పాఠకులకు విదితమే. పిజి చదివి దరఖాస్తు చేసివున్న వారికి వెయిటేజ్ మార్కులేస్తామన్నారు. మార్కుల శాతాన్నిబట్టి రిజర్వేషన్ రోస్టర్‌తో ఎంపిక పూర్తవుతుందన్నారు. ఈ ఎంపికలో ఎటువంటి అపోహలు, మధ్య దళారుల మాటలు విని మోసపోవద్దని కలెక్టర్ నిరుద్యోగులను కోరారు. ఈ ఎంపిక ప్రక్రియ త్వరలో జరుగుతుందన్నారు.

## విఆర్ కాలేజి లెక్చరర్ పదవీ విరమణ

విఆర్ కాలేజీలో తెలుగు శాఖాధ్యక్షునిగా పనిచేసి పదవీ విరమణ చేసిన కొండా వెంకటస్వామి అభినందన సభ జూన్ 30తేది జరిగింది. మూలపేటలోని సరస్వతీ సమాజంలో జరిగిన ఈ కార్యక్రమానికి సమాజ అధ్యక్షులు తిరుమలశెట్టి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. కాలేజీ పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు మోపూరు వేణుగోపాలయ్య, సి. నాగరాజారావు, ఎమ్వీ రామారెడ్డి డాక్టర్ కరిమద్దెల నరసింహారెడ్డి - వెంకటస్వామి సేవలను ప్రస్తుతించి, దుశ్శాలువాలతో సత్కరించారు.

## నెల్లూరులో డాక్టర్స్ డే

డాక్టర్స్ డేను పురస్కరించుకొని జూలై 1తేది ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా శాఖ నేతృత్వంలో నెల్లూరులోని విశ్వోదయ అంధుల పాఠశాలలోని పిల్లలకు పండ్లు, బట్టలు, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ ఎ. వెంకట రమణారెడ్డి, పిట్టి మల్లికార్జున, డాక్టర్ దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఓ విద్యా జాగృతి

స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా నెల్లూరుశాఖ పట్టణంలో విద్యా జాగృతి కార్యక్రమాన్ని రెండు వారాల పాటు నిర్వహించింది. గాంధీనగర్, వెంగళరావునగర్, ఇస్లాంపేట, కోటమిట్ట ప్రాంతాల్లోని కూలీనాలీ చేసుకొనే ముస్లింల ఇళ్లకు వెళ్లి వారి పిల్లలను స్కూళ్లకు పంపమని కోరారు. గాంధీనగర్‌లోని మునిసిపల్ హైస్కూల్, జండావీధిలోని పి.ఎన్.ఎం స్కూల్, మూలపేటలోని బాలికల పాఠశాల, ఇస్లాంపేటపరిధిలోని స్కూళ్లలో మొత్తం 200మంది పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

## ఇఎన్‌టి వైద్యానికి కొత్త పరికరం


నెల్లూరు శంకరాగ్రహారంలోని రామచంద్రారెడ్డి హాస్పిటల్ ఎదురుగా వున్న మాదరన్ చెవి ముక్కు గొంతు వైద్యశాలలో వీడియో ఎండోస్కోపి పరికరాన్ని జూన్ 29తేది ప్రొఫెసర్ కెవిని పైడారావు ప్రారంభించారు. నెల్లూరులో ఇటువంటి పరికరం అందుబాటులోకి తేవడం ఇదే మొదటిసారి. ఈ ఎండోస్కోపి పరికరంతో గొంతు సంబంధ వ్యాధుల నిర్ధారణ సులభంగా చేయవచ్చుంటున్నారు ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ ఉస్మాన్ షరీఫ్.

## భాస్కర్‌రెడ్డి హాస్పిటల్

ముగ్గురు స్పెషలిస్ట్ వైద్యులు భాస్కర్‌రెడ్డి (లాపరోస్కోపిక్ సర్జన్) మధులత (గర్భకోశ వ్యాధి నిపుణురాలు) రఘురామ్ (చిన్నపిల్లల వైద్యనిపుణులు)

తరువాత పేపతో


ఊహించని ప్రమాదాలతో . . . చితికిపోతున్న జీవితాలకు ఆశాకిరణం



బొల్లినేని 'రక్షణ' కార్డ్

- పరిశ్రమలలో ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు,
- గృహప్రమాదాలు, వరదలు, తుఫాన్లు,
- భూకంపాలు, విద్యుత్, నీటి ప్రమాదాలు
- కొండ చరియల వల్ల జరిగే ప్రమాదాలు
- కొట్లాటలు, ఉగ్రవాదం,
- పాముకాటు, కుక్కకాటు, తేలుకాటు



కేవలం రూ. 200/- చెల్లించి

రూ. 1,00,000/-

బెనిఫిట్ పొందండి.

రూ. 50,000ల వరకు ఉచిత వైద్య సహాయం మరియు వ్యక్తి మరణించిన లేక శాశ్వతఅంగవైకల్యం సంభవించిన రూ. 50,000లు ఫీమా సౌకర్యం.

* ఒక సంవత్సర కాలపరిమితి



మొదలగు ఎలాంటి ప్రమాదాలకైన ఈ 'రక్షణ' పథకం ద్వారా పూర్తి ఉచిత వైద్య సహాయం పొందవచ్చు.

మరిన్ని వివరాలకు : మెడికల్ డైరెక్టర్

బొల్లినేని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

నెల్లూరు, ఫోక్స్ : 0861 - 2302164 ఫోన్స్ : 2312777, 2315835, 36, 37, 38

HARSHA ADS 5636463, NLR

## సణుగుడు

2వ పేజీ తొరవ

పత్రికలలో కథలు కథలుగా చదివిన సాధారణ ప్రజలు ఈ అవినీతి ప్రదారాలను గాఢంగా నమ్ముతున్నారు. ఎమ్మార్వో ఆఫీసు, పోలీస్ స్టేషన్‌ల వలె కోర్టులు కూడా లంచాల జిమ్ముతో పుచ్చి పోయి వున్నాయన్న భావన జనం మనసులలో నాటుకు పోతున్నది. దానితో న్యాయ మూర్తుల పట్ల గౌరవ భావం, కోర్టులంటే భయం - రెండూ తరిగిపోతున్నాయి. ఈ విషాదకర పరిస్థితికి దర్పణం - లంచన్ నిపుణుడు జేమ్స్‌మ్యానర్ వ్యాఖ్యానం.

మన హైకోర్టు గురించి అత్యంత పరుషమైన విమర్శలు చేశారాయన. ఇద్దరు న్యాయమూర్తుల నియామకాన్ని, ప్రవర్తనను నేరుగా వేలెత్తి చూపించాడు. ఏకంగా ఛీఫ్‌జస్టిస్ ప్రస్తావన తెచ్చాడు. అడ్వకేట్ జనరల్ రాజకీయవాదులకు ఏజంట్‌గా మారాడన్న అర్థం స్ఫురింప జేశాడు. ఆ నివేదికలోని ప్రతి పంక్తి మన న్యాయవ్యవస్థ పని తీరును అభిశంసించినట్లుగా కన్పిస్తూంది. ముఖ్యమంత్రి మీద, ప్రభుత్వ యంత్రాంగం మీద కూడా అతడు ఇదే తీరులో వ్యాఖ్యానం చేసిన సంగతి తెలిసిందే. విదేశీయులు, విదేశీ సంస్థలు తనను కీర్తిస్తే - వాటికి విపరీత ప్రచారం కల్పించుకొనే చంద్రబాబు దీని పట్ల మాత్రం దొంగకు తేలుకుట్టినట్లు గమ్మునుండి పోయాడు. ఆయన రాజకీయ వాది కాబట్టి, సమయానుకూలంగా ప్రవర్తించడం సహజం. కాని హైకోర్టు సైతం అదే మౌనం పాటించడం సమంజసమా?

జేమ్స్ మ్యానర్ - ఎవరో దారిన పోయే పుల్లయ్య కాదు. రాష్ట్ర ప్రభుత్వానికి వందలాది కోట్ల రూపాయల నిధి సమకూరుస్తున్న ఒక అంతర్జాతీయ సంస్థకు ప్రతినిధి; పైగా రాజకీయ, సాంఘిక శాస్త్రాలలో నిష్ణాతుడైన శాస్త్రవేత్త. ఈ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చాలా హామీలు ఇచ్చి వుంది; అందులో న్యాయ సంస్కరణలు కూడా ఒక భాగం. ఆ హామీల ద్వారా - మన న్యాయస్థానాల పనితీరును సమీక్షించే అధికారం రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థకు కట్టబెట్టింది. అందువల్లే ఆ పనికి వారు అతడ్ని పురమాయించారు. ఈ నివేదిక ఆధారంగా డిఎఫ్‌ఐడి రాష్ట్ర ప్రభుత్వాన్ని సంజాయిషీకోరే అవకాశం కూడా వుంది. అవన్నీ రహస్యంగా జరిగిపోయాయి కాబట్టి మనవరకు రావు. భారతీయులెవరైనా ఇటువంటి నివేదికలలో ఇటువంటి వ్యాఖ్యానాలు చేస్తే వారికిదో స్వార్థం అంటకట్టి త్రోసి పుచ్చవచ్చు. విదేశీయుల విషయంలో అది వీలు కాదు. వారికేమి లాభం వస్తుంది - వీటి వల్ల?

ఈ కోణం నుంచి చూస్తే ఈ నివేదిక - న్యాయస్థానాల యదాతథ పరిస్థితికి దర్పణం అని ప్రజలు భావించడంలో తప్పేమీ లేదు. ఈ వాస్తవాన్ని న్యాయస్థానాలు, న్యాయాధీశులు, న్యాయకోవిదులు కూడా అంగీకరించక తప్పదు. న్యాయవ్యవస్థ పట్ల ప్రజల విశ్వాసాన్ని తరిగించి; న్యాయమూర్తుల శీలాన్ని శంకింపజేసే ఇటువంటి ప్రచారాల పట్ల మౌనం వహించడం మహానేరం. జేమ్స్ మ్యానర్ వ్యాఖ్యలు కాని, కోర్టులకు పచ్చిపోయే వారి చులకన ప్రాయపు మాటలు కాని - సహేతుకాలని నిర్ధారించలేము; నిజాలని నమ్మలేము. అవి అర్ధ సత్యాలు కావచ్చు; లేదంటే అరకొర సమాచారంతో చేసిన అసందర్భ ప్రేలాపనలూ కావచ్చు. అవి ఎటువంటివైనప్పటికీ - ప్రజలకు చేరిపోయాయి; చర్చల్లో నలుగుతున్నాయి. హైకోర్టు బార్ అసోసియేషన్‌లోని ప్రతి న్యాయవాదికీ ఈ నివేదిక గురించి సమగ్రంగా తెలుసు. ప్రతి ఒక్కరూ వాటిపై పలు రకాలుగా మాట్లాడుతున్నారు. అది విన్న క్లయింట్‌లలో కోర్టుల పట్ల ఏహ్యభావం కల్గుతున్నది. తమ కేసులకూ అవినీతి వడదెబ్బ తప్పదేమోనని గిలి పడుతున్నారు. ఇందరు న్యాయవాదులకు తెలిసిన నివేదిక సారాంశం న్యాయమూర్తులకు తెలియదని భావించలేము. తెలిసి కూడా వారు మౌతులు బిగించుక కూర్చోవడంలోని పరమార్థం ఏమిటి?

వృత్తి విలువల పతనం, వ్యవస్థ ప్రతిష్ట దిగజారుడు, ప్రజా అవిశ్వాసాల పట్ల న్యాయమూర్తులలో ఏ కొంచెం ఆవేదన వున్నా, ఆందోళన కల్గినా - ఈ నివేదికలు, ఈ వ్యాఖ్యలపై సమగ్ర విచారణకు ఆదేశించడం అవసరం. ఆ వ్యాఖ్యలు నిజం కాకుంటే అవి చేసిన వారిని శిక్షించడం; నిజమైతే తమను తాము సంస్కరించుకోవడం జరిగితీరాలి. అంతే తప్ప రాజకీయవాదుల వలె న్యాయమూర్తులు కూడా విమర్శలు వచ్చినప్పుడు ముఖం తప్పించి తిరగడం క్షమించరాని నేరం.

రాజకీయవాదులకొక అలవాటు వుంది; ఫలానా మంత్రి అవినీతిపరుడని, నిబంధనలకు విరుద్ధంగా, అడ్డగోలుగా తనను ఆశ్రయించినవారికి పనులు చేసి పెడుతున్నారని ప్రచారం వస్తే - కొత్త క్లయింట్లు వెతుక్కొంటూ వస్తారన్న భావన వుంది. తద్వారా నాలుగు రూకలు కూడేసుకోవచ్చునన్నది వారి ఆశ. న్యాయస్థానాలలో అవినీతి, రాజకీయ పలుకుబడులపై జరుగుతున్న ప్రచారాలను న్యాయమూర్తులు కూడా అదే ఉద్దేశంతో సహిస్తే - ఇక ఈ దేశానికి, ఈ ప్రజానీకానికి మోక్షమే లేదు.

## పెండ్లిండ్లు

2వ పేజీ తొరవ

వేముల రమణయ్య నాయుడు కుమారుడు వేణుగోపాల్‌ల వివాహం జూన్ 6తేది వేణుగోపాలస్వామి దేవాలయంలో జరిగింది.

### పిసిరెడ్డి మనుమడు

వయస్సులో, జ్ఞానంలో, అనుభవంలో, జనాదరణలో నిస్వార్థ సేవలో, స్నేహపాత్రతలో నెల్లూరు పురానికే పెద్దగా పేర్కొనబడిన ఆచార్య పిసి.రెడ్డి గారి మనుమడు; అడ్వకేట్ పెళ్లకూరు అమరేంద్రరెడ్డి కుమారుడు హరీష్‌కు; బెంగుళూరు, కేతిరెడ్డి జనార్దనరెడ్డి తనయ లక్ష్మి ప్రియతో పరిణయం జూన్ 4తేది టిటిడి కళ్యాణ మండపంలో జరిగింది.

## సస్పెన్షన్

మొదటి పేజీ తొరవ

లక్షల రూపాయల చెక్కు వ్రాసి ఇవ్వబోయారు. ఆ దశలో జర్నలిస్టులు ఈ కుంభకోణాన్ని బయటపెట్టింది. ఆ వెంటనే ఎమ్మెల్యే ఆనం విజేసందరెడ్డి ప్రభుత్వానికి ఫిర్యాదు పంపాడు. కౌన్సిల్ సమావేశంలో గలభా జరిగింది. ఛైర్మన్ గారు కొనుగోలు ఆర్డరును రద్దు చేశారు. అయితే కమిషనరు మాత్రం చెక్కు వ్రాయడానికి తన ప్రయత్నం మానలేదు. ముందుగానే లంచం అడ్వాన్సు ముట్టచెప్పిన కంపెనీ ప్రతినిధులు మునిసిపల్ కార్యాలయంలోనే తిష్ట వేశారు. మొత్తం వ్యవహారం రోత పట్టిపోయింది. అప్పటికి కూడా తన కొనుగోలు ఆర్డరును రద్దు చేయడానికి ఇష్టపడలేదు - కమిషనరు గారు. ఈలోగా ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది.

సస్పెన్షన్ ఉత్తర్వును తీసుకోవడానికి, అది తెచ్చిన హైదరాబాదు ఉద్యోగిని కలుసుకోవడానికి నిరాకరించాడు సాంబశివరావు. ఉన్నట్టుండి అదృశ్యమై పోయాడు. దానితో ఎమ్మార్వోను పిలిపించి, ఆయన సమక్షంలో సస్పెన్షన్ ఉత్తర్వును కమిషనర్ ఇంటి గోడకు అతికించారు. కమిషనర్ గారి భార్య దాన్ని వెంటనే చించిపారేశారట.

నెల్లూరు మునిసిపాలిటీ - స్పెషల్ గ్రేడ్‌కు చెందినది. ఇంత పెద్ద మునిసిపాలిటీకి కమిషనర్‌గా పని చేసే అధికారి అంత చవకబారుగా ప్రవర్తించడం అత్యంత విచారకరం. అయితే ఇంత ఉన్నతాధికారిని అంత త్వరితంగా సస్పెండ్ చేయడం కూడా వింతగొల్పే విషయమే! మునిసిపాలిటీలో ఇంతకంటే పెద్ద అవినీతి కుంభకోణాలు ఇటీవలి కాలంలో చాలా జరిగాయి. వాటిపై పత్రికలలో ఎంతో గబ్బు లేచింది. అసెంబ్లీలో కూడా ప్రస్తావన వచ్చింది. విజిలెన్స్ దర్యాప్తులు జరిగాయి. కాని ఎవ్వరి మీదా చర్య తీసుకోలేదు. సాంబశివరావుపై మాత్రం శరవేగంతో స్పందించింది ప్రభుత్వం.

ఆ స్పందనకు ఆయన అన్ని విధాలా అర్హుడే. వచ్చిన ఈ తొమ్మిది నెలల్లో తొమ్మిదేళ్లకు సరిపడా అపభ్రంశపు పనులు చేశాడు. సస్పెన్షన్ తప్పదని తెలిసిన తర్వాత కూడా ప్రవర్తన మారలేదు. ఎప్పుడో నాలుగైదేళ్ల క్రితం తిరుపతికి చెందిన ఒక టివిల అంగడికి బాకీ వుండిన 12లక్షల రూపాయల చెక్కు వ్రాసేశాడట. అది వివాదంలో వున్న బాకీ అడ్వాన్సుగా కమిషనర్ ముట్టచెప్పడానికి సిద్ధపడిన కాంట్రాక్టర్లు గుండరికి ఎలిమి తీరుండాలి 80లక్షల రూపాయల చెక్కులు జారీ చేశాడట. ఎస్ఎంఆర్‌లుగా పని చేస్తుండిన ఇద్దరికి టౌన్ ప్లానింగ్ ఇన్స్‌పెక్టర్లుగా, ఒక మహిళకు డ్రాఫ్ట్స్‌మెన్‌గా నియామకపు ఉత్తర్వులు ఇచ్చాడట. అక్రమంగా చెక్కులు వ్రాసినందుకు పాస్‌బుక్స్‌లో వుండిన అంబిరెడ్డి అనే ఆకౌంటెంటును సస్పెన్షన్ రద్దు చేసి, పునర్నియామకం చేశాడట. ఆ ఉత్తర్వులో ఆయన వ్రాసిన విపరణ చూస్తే నవ్వు వస్తుంది. 'పురజనుల కోరికపైన, 'ఫ్లోర్‌లీడర్స్' ఒత్తిడితో సస్పెన్షన్ రద్దు చేస్తున్నట్లు వ్రాశారు. సస్పెన్షన్ ఉత్తర్వు వస్తున్నదని తెలిసి ఇన్ని అక్రమాలకు పాల్పడ్డాడంటే - ఇక సాధారణ సర్వీసులో ఆయన చేసిన పనులు ఎంత సుందరముదనష్టంగా వుండి వుంటాయో వూహించుకోవచ్చు. ఇటువంటి మనస్తత్వం కల్గిన వాడిని అంతటి బాధ్యతాయుతమైన పదవుల్లో నియమించడం - ప్రభుత్వానిదే తప్పు.

మామూలు పరిస్థితుల్లో ఇటువంటి వివాదాలలో కమిషనర్‌తో పాటు ఛైర్మన్ కూడా ఇరుక్కోవాలి. అయితే ఈ కొనుగోలు ఆర్డరుపై ఆదిలోనే అభ్యంతరం వ్యక్తం చేయడంతోపాటు - ప్రభుత్వానికి ఫిర్యాదు పత్రం సైతం పంపడం ద్వారా ఛైర్మన్ గారు బ్రతికి బయటపడ్డారు.

## పోరాటం

మొదటి పేజీ తొరవ

సిఐ, డిఎస్పీ వంటి ఉన్నతాధికారులను శిక్షింప చేసిన అభిప్రాయం కల్గించడం పోలీసు యంత్రాంగంలో నైతిక స్థైర్యాన్ని క్షీణింపజేస్తుందన్న మాట వాస్తవం. అది విలేఖరుల్లో ఆనందం కల్గించే విషయం కాదు. అయితే పాత్రికేయులపై పోలీసు దౌర్జన్యాలు కూడా హర్షింపదగినవి కావు. విలేఖరులు స్వేచ్ఛగా పని చేయటిని పరిపతి కల్గితే ప్రజాస్వామ్యమే పరిహసాల పాలవుతుంది. కనీసం భవిష్యత్‌లోనైనా పోలీసులు తమ దురుసుతనం మానుకొనేందుకు ఉపకరిస్తుందనే ఉద్దేశంతోనే అంత పట్టుపట్టడం జరిగింది.

తమ పోరాటానికి సహకరించిన సహపాత్రికేయులకు; ఐజి, ఎస్పీ, కలెక్టర్లకు; జిల్లా మంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాడు - ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అల్లూరు రహీం.

## కల్లేనా?

మొదటి పేజీ తొరవ

లిక లక్ష్యంతో ముఖ్యమంత్రి పెద్ద తప్పు చేశాడని వీరి భావన. ఏది ఏమైనా ఇప్పుడు దరఖాస్తులు చేసుకుంటున్న వారికి ఎన్నికలలోగా కొత్త కార్డులు ఇవ్వడం మాత్రం జరగని పనని అధికారులూ అభిప్రాయపడుతున్నారు.

## నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తొరవ

కలసి సండే మార్కెట్ వద్ద నెలకొల్పిన భాస్కర్‌రెడ్డి హాస్పిటల్‌ను జూన్ 23తేది నెల్లూరులో డాక్టర్ల కులపెద్ద డాక్టర్ జెట్టి శేషారెడ్డి ప్రారంభించారు. డాక్టర్ భాస్కర్ రెడ్డికి చెన్నైలోని రిజిడ్ హాస్పిటల్‌లో పనిచేసిన అనుభవం వుంది. అన్నిరకాల లాపరోస్కోపిక్ సర్జరీలు భాస్కర్‌రెడ్డి అవలీలగా చేస్తారు.

## తెలుగు డప్పు

5వ పేజీ తొరవ

గ్రామస్థులు నలుగురైదుగురు మాత్రం రేషన్‌కార్డులు మంజూరు చేయాలని కోరడం వరకే జన్మభూమి పరిమితమయ్యింది. మంత్రి సోమిరెడ్డి తన పంథాలో పథకాల ప్రచారం గురించి వివరించడంతోనే గ్రామసభలు ముగిశాయి.




డా. సి.విజయసారథి
M.S. (Ortho)
ఎముకలు, కీళ్ళు, నరముల స్పెషలిస్ట్ గారి
హాస్పిటల్ ఉత్తర ప్రక్కన ఉన్న
డా. రోశయ్య హాస్పిటల్‌కు మార్చబడినది.
పొగతోట, నెల్లూరు. Ph: 2321054



# తిమ్మిర్లు షుగర్ లక్షణమే

ఎమ్మెస్ సారథి — నెల్లూరు

* నాకు అప్పుడప్పుడు వెయ్యి: కాలు తిమ్మిరి పట్టినట్లుగా 'అంగం' తిమ్మిరెక్కుతుంది. ఎవరికైనా చెప్పు కోవాలంటే సిగ్గుగా వుంది. ఇదేమైనా జబ్బా? దీని భయంతో సెక్స్ కూడా తృప్తిగా వుండటం లేదు. దయచేసి పరిష్కారం తెలియ జేయగలరు.



డా॥ ఇ. సుధాకర్ M.B.B.S.(DNB) FM
డయాబెటాలజిస్ట్
మాధవపెద్దివీధి, పొగతోట,
నెల్లూరు-1. సెల్: 94402 75152

ఇప్పటికైనా మీరు ధైర్యం చేసి ఉత్తరం రాశారు. ఇలా ఎవరికీ చెప్పుకోలేని అనేక వందల మంది ఈ సమస్యతో నరకయాతన అనుభవిస్తున్నారు. కాలు, చెయి లాగే శరీరంలో పురుషాంగం కూడా ఒక అవయవమే కదా! నరాలు, రక్తప్రసరణ తగ్గిన ఏ అవయవానికైనా తిమ్మిరిపడుతుంది. దీనికి ప్రధాన కారణం 'అథిరోస్క్లెరాసిస్'. అంటే రక్త నాళాల లోపలి గోడలు మందమై, ఆయా కండరాలకు, అవయవాలకు సరిపోయి నంత రక్తాన్ని సరఫరా చేయలేకపోవడం వల్ల 'న్యూరోపతి' వల్ల (స్పర్శ జ్ఞానం తగ్గటం వల్ల) ఏ అవయవానికైనా 'తిమ్మిరి' పడుతుంది. అలాగే మీ పురుషాంగానికి తిమ్మిరి పట్టింది. ఇక్కడ మీరొక విషయం గమనించాలి. తిమ్మిరి పట్టడం అనేది మధుమేహ లక్షణం. ముందు మీకు షుగర్ ఉందో లేదో పరీక్ష చేయించుకోండి. ఉంటే మధుమేహాన్ని అదుపులో వుంచుకొంటే ఈ సమస్య చాలా వరకు తగ్గినట్టే! దీనికి ప్రత్యేకంగా మందులు లేవు. ఎక్కువ సేపు కూర్చోవడం, కాలు మీద కాలేసుకోవడం లాంటివి చేయకండి. అంగానికి ఎక్కువ వత్తిడి తగిలితే - రక్తప్రసరణ తగ్గే ప్రమాదం వుంది.

కె.ఎస్.రాజు — పొదలకూరు

* నాకు పురుషాంగం ముందు చర్మం తరచుగా చిట్లుతోంది. మధుమేహం ఉన్నట్లయితే ఇలా జరుగుతుందని ఒక పత్రికలో చదివాను. 'రతి' నరకప్రాయంగా వుంది ఏం చేయమంటారు?

పురుషాంగం ముందు చర్మం చిట్లడం మాత్రం కచ్చితంగా మధుమేహ లక్షణమే. ముందు మీకు షుగర్ వ్యాధి వుందో లేదో నిర్ధారించుకోండి. చాలా మంది దీన్ని సుఖవ్యాధిగా భావించి ఎవరికీ చెప్పుకోలేక, సొంతంగా, మందులు, ఆయింట్‌మెంట్స్ వాడి సమస్యను పెద్దది చేసుకుంటారు. వీలైనంత త్వరగా (షుగర్‌ను అదుపులో పెట్టుకొని) 'సుంతీ' చేయించుకోవడం ఉత్తమోత్తమ మార్గం.

# దిక్కులు - ప్రహరీలు

ఎస్.బైరెడ్డి — కడప

* ప్రహరీలు దిక్కు లనానుకొని కట్టుకోవచ్చా?

మీ యింటి ముందు రాజవీధి లున్నప్పుడు అలాకట్టుకోవచ్చు. అయితే తూర్పు, ఉత్తరాన నిర్మాణాలు నిషిద్ధం.

ఉమామహేశ్వరి — నాయుడుపేట

* దేవాలయాల దగ్గర్లో ఇల్లు కలని రాదా?

అదేం లేదు. మంచి కూడా జరుగుతుంది.

సిద్ధం వివేకానందరెడ్డి — కడప

* తూర్పు, ఉత్తరాలలో ఖాళీ స్థలం ఎక్కువ వుంచమన్నారు ఎందు వల్ల?

సూర్యకిరణాలెక్కువగా దిక్కులకు ఉచ్ఛస్థానాల నుంచి ప్రవేశిస్తే ఆరోగ్యకర పరిణామం. తూర్పు, ఈశాన్యాలు కూడా ఉచ్ఛస్థానాలే!

**గృహవాస్తు**
**ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి**
**ఫోన్: 2338159**

పత్తి శంకరనారాయణ — కావిగూడ

* మా యిల్లు తూర్పు యిల్లు. ఇంటికి కాంపౌండ్‌వాలుకు నాలుగు వైపులా తెరిచి అంటే గేట్లు, తలుపులూ ఉన్నాయి. ఇలా ఉండకూడదంటారే?

వాస్తు శాస్త్రంలో ఇలా యిల్లు, ప్రహరీ నాలుగువైపులా తెరచి వుండడం చాలా క్షేమమన్నారు. మీరెవరి మాటలూ నమ్మకండి.

కపటం ప్రసాదరావు — గూడూరు

* ఇంటికి ప్రహరీ, ఇల్లు ఈశాన్యం లోపిస్తే ఏమౌతుంది?

సర్వ అనారోగ్యాలు, 'ఆర్థిక నష్టాలు, పిల్లలు అభివృద్ధి లేనివాళ్లు కావడం జరుగుతుంది.

వీట్ల శ్రీనివాసరావు — గూడూరు

* ఈ మధ్య ప్రజలు ముఖ్యంగా మధ్యతరగతి వాళ్లు ఎందుకింతగా వాస్తును నమ్ముతున్నారు?

'వాస్తు సైన్సు' కాబట్టి!

ప్రసూనా పారిజాతం — గుంటూరు

* సెప్టిక్ ట్యాంకు ఎక్కడ నిర్మించుకోవాలి. కరెక్టుగా చెప్తుండి?

తూర్పు, ఉత్తరాల్లో సగం కొలత కొలిచి ఆ తర్వాత ఉచ్ఛభాగంలో నిర్మించుకోవాలి.

# వారసత్వంగా వచ్చే నరాల జబ్బు

ఎస్వీ సుబ్బారావు — నెల్లూరు

* చాలా కాలంగా కాలివేళ్ళ ల నుండి అరికాళ్ల వరకు కండరాలు బిగుసుకు పోయి రెండు మూడు నిమిషాలు తరువాత యథాస్థితికి వస్తున్నాయి. ఆ రెండు మూడు నిమిషాల వ్యవధిలో ఎంతో బాధ కలుగుతోంది. ముఖ్యంగా ఒళ్లు విరిచినప్పుడు, నిద్రలో కాళ్లు విదిలించినప్పుడు యిలా జరుగుతుంటుంది. నివారణ తెలియజేయగలరు.

మీకు తెలిసిన ఈ పరిస్థితిని Muscle Cramps అంటారు. ఇవి చాలా మందిలో ఉంటాయి. కొంచెం ఎక్కువగా పని చేసినప్పుడు, అందులో ఎండలో పనిచేసినప్పుడు శరీరంలో నీరు మరియు లవణాలు తగ్గినప్పుడు ఇలా వస్తుంది. ఎక్కువ మందిలో ఇది రాత్రి పూట వస్తుంది. దీన్ని Nocturnal Leg Crmaps అంటారు. పైన చెప్పిన వన్నీ సాధారణమైన కారణాలు. కాని ఈ పరిస్థితి కొన్నిసార్లు మూత్రపిండాలు చెడిపోయినప్పుడు, క్యాన్సర్ వంటి జబ్బులున్నప్పుడు కూడా కనిపిస్తుంది. కాబట్టి ఈ లక్షణాలు కనిపించిన వెంటనే మీరు డాక్టర్‌ని కలిసి తగు పరీక్షలు చేయించినట్లయితే నివారణ మార్గం సూచిస్తారు.

ఎం. హరికిషోర్ — కోవూరు

* మా నాన్నకు కాళ్లు చేతులు సన్నగా అయ్యి, వచ్చి వచ్చినట్లయ్యాయి ఈ వ్యాధి ఇది నాకు కూడా వచ్చే అవకాశం ఉందా?

మీరు చెప్పేదాన్ని బట్టి మీ నాన్నగారికి న్యూరోపతి (నరాల బలహీనత) వచ్చినట్లుగా అనిపిస్తూంది. న్యూరో పతికి చాలా కారణాలు



డా॥ బి.శ్రీనివాసులురెడ్డి M.D., DM(NIMS)
న్యూరో ఫిజీషియన్
శ్రీనివాస న్యూరో స్పెషాలిటీ హాస్పిటల్ & సరస్వతి స్కానింగ్ సెంటర్, వండేమార్కెట్ దగ్గర
గాంధీనగర్, నెల్లూరు-1. ఫోన్: 2342023

ఉన్నాయి. ఇందులో ఒకటి వంశపారం పర్యంగా వచ్చే HMSNఅనే నరాల జబ్బు. ఈ జబ్బు సోకిన వాళ్లలో కాళ్లు చేతులలో కండ కరిగిపోయి సన్నగా అయిపోవడం, కాళ్లు చేతులు చచ్చుపడిపోవడం జరుగుతుంది. ఇది పిన్న వయస్సులో మొదలవుతుంది. చాలా మెల్లగా పెరుగుతూ ఉంటుంది. ఈ జబ్బుని పెరగకుండా నిరోధించ డానికి కాని, నయం చేయడానికి కాని ఎటువంటి వైద్యం లేదు. వ్యాయామం ద్వారా ఈ జబ్బు త్వరగా పెరగ కుండా కొంత వరకు నిరోధించవచ్చు.

# కాంటాక్ట్ లెన్స్ మంచిదే

వి.సూర్యనారాయణ — నెల్లూరు

* నేను గత 10ఏళ్లుగా మైనసు పవర్ అద్దాలు వాడుతున్నాను. అద్దాలు పెట్టుకోవడం ఇష్టంలేక కాంటాక్టు లెన్సు వాడాలనుకుంటున్నాను. కాంటాక్టు లెన్సు వాడితే కన్నుపోతుందని నా ఫ్రెండ్ అంటున్నాడు. మీ సలహా ఏమిటి?

కాంటాక్టు లెన్సు వాడితే కన్ను పోతుందనడం నిజం కాదు. కళ్ల అద్దాలతో ఇబ్బంది పడేవారికి కాంటాక్టు



డా॥ పి.ఎల్.రావు
M.S., F.R.SM.,
కంటివైద్య నిపుణులు
మాధరన్ 'ఐ' హాస్పిటల్ & రీసెర్చ్ సెంటర్, పొగతోట
నెల్లూరు. ఫోన్: 2324868, 2306015

లెన్సు ఒక వరం లాంటిది. కాంటాక్టు లెన్సు పెట్టుకోవాలి అనుకునే వారు ముందుగా చేయవలసింది, కంటి డాక్టర్ దగ్గర Slitlampఅనే పరికరంతో కంటి సంపూర్ణ పరీక్ష చేయిందాలి. కన్నీటిపొర పలుచగా ఉండేవారు, నల్లగుడ్డు ఆరోగ్యం లేనివారు, రెప్పల మీద ఇన్‌ఫెక్షన్ ఉండే వారు కాంటాక్టు లెన్సు వెంటనే వాడరాదు. ఒకసారి డాక్టరుగారు పరీక్షించి బాగుందని నిర్ధారించాక కాంటాక్టు లెన్సులు వాడవచ్చు. సాధారణంగా వాడే సాఫ్ట్‌లెన్సులో ఒక రోజులో 8-10గంటల వరకు పెట్టుకోవచ్చు. లెన్సులు పెట్టేటప్పుడు, తీసేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవడం, లెన్సులు పెట్టుకొని నిద్రపోకపోవడం వంటి జాగ్రత్తలు పాటిస్తేచాలు. కాంటాక్టు లెన్సులు వాడుతూ ఉండగా, కన్ను ఎర్రబడితే, లెన్స్ వాడటం మానేసి, కంటి డాక్టర్ని వెంటనే సంప్రదించండి. సింపుల్‌గా వుండే అలర్జీ దగ్గర్నుంచి, Acantheme ba keratitis వరకు వచ్చే అవకాశం వుంది. అయితే జాగ్రత్తగా వాడినట్లయితే కాంటాక్టు లెన్సు చాలా మంచిది.

వి.సుధేష్ణ — ఆత్మకూరు

* డాక్టరు గారూ! మా బాబుకి 8ఏళ్లు. ఈ మధ్య తరచూ కన్ను ఎర్రబడడం, జిలగా వుండడం, దారాల్లాంటి పుసులు కట్టడం జరుగుతోంది. చాలా ఆందోళనగా వుంది. ఏం చేయాలంటారు.

మీ బాబుకి ఉన్న కండిషన్‌ని Spring Catarrah అంటారు. ఇది కంటికి సంబంధించిన అలర్జీ వ్యాధి. దీని వల్ల చూపుకి పెద్ద ప్రమాదమేమీ వుండదు. ఇది చాలా మంది పిల్లలలో, పొడి వాతావరణం వుండే రోజులలో వస్తుంది. ఇది ఒక్కొక్కసారి చాలా తీవ్రంగా వస్తుంది. దీనికి కొద్ది కాలం Steroid Drops, Anti Allergic Eye Drops వాడితే కంట్రోల్ అవుతుంది. అయితే ఈ Steroid Drops కంటి డాక్టర్ గారి సలహా ప్రకారం మాత్రమే వాడాలి. వయసు పెరిగేకొద్దీ ఈ Spring Catarrah అనే అలర్జీ వ్యాధి నెమ్మదిగా తగ్గుముఖం పడుతుంది. కంగారు పడనక్కరలేదు.

**సూపర్ స్పెషలిస్టులతో ఆరోగ్య సలహాలు**

పాఠకుల ఆరోగ్యవరమైన సందేహాలకు సంబంధిత సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల చేత సమాచారం అందించడం కోసమే ఈ శీర్షిక; మీ సందేహాలు, ప్రశ్నలు

ఆరోగ్య దీపిక
జమీన్‌రైతు
వెంకటరమణ విలాస్ మిద్దెపైన,
పొగతోట, నెల్లూరు - 524 001
ఫోన్: 2327354

చిరునామాకు పంపండి!

# జలం అమృత సమానం

ఎ.దేవదాసు — హైదరాబాద్

* నీరు త్రాగడం వల్ల మనకు కలిగే ఉపయోగాలేమిటి?

నీరు అమృతంతో సమానం. వేదాలలో జలచికిత్సా విధానాన్ని గూర్చి చాలా వివరంగా వ్రాశారు. 75% జబ్బులను ప్రకృతి వైద్యం ద్వారా నయం చేయవచ్చు. భూగోళం 75% నీటితో నిండి వుంది. మన శరీరం బరువులో నీటి శాతం 75%. మనకు వచ్చే జబ్బులు 75%కలుషితమైన నీరు త్రాగడం ద్వారా వచ్చేవే! మన దేశ జనాభాలో 75% మంది పల్లెలలో నివసిస్తున్నారు. త్రాగడానికి సురక్షితమైన నీరు నేడు ఎక్కడా లభ్యం కావడం లేదు. విశ్వమంతా కూడా పంచభూత సమ్మేళనమే. పంచభూతాలు అంటే ఐదు దెయ్యాలు కాదు. గాలి, నీరు, భూమి, అగ్ని, ఆకాశం; ఈ ఐదింటిని కలిపి పంచ మహాభూతాలంటారు. అలానే మన శరీరం కూడా ఈ ఐదింటిచే చికిత్స చేసినట్లయితే మనిషి త్వరగా కోలుకుంటాడు. జలస్నానం వల్ల బాహ్య శరీరం ఎలా శుభ్రపడుతుందో జలపానం వల్ల అంతః శరీరం కూడా అంత బాగా ప్రక్షాళన అవుతుంది. మన ఒంట్లో వున్న వ్యర్థపదార్థాలు బాగా విసర్జింపబడతాయి. రోజుకి మనం కనీసం ఆరు లీటర్ల నీళ్లు త్రాగాలి. అంటే మనం తీసుకునే ఆహారానికి మూడు రెట్లు ఎక్కువన్నమాట. మనం తినే ఆహారం రోజుకి కనీసం రెండు కేజీలైనా తూగుతుంది. నీరు ఎప్పుడు కూడా ఖాళీకడుపుతో ఉన్నప్పుడే త్రాగాలి. ప్రొద్దున నిద్రలేస్తూనే ఒక లీటరు నీరు త్రాగాలి. దాని వల్ల సుఖ విరోచనం అవుతుంది. విరోచనం సాఫీగా అయ్యే వాళ్లు ఆరోగ్య వంతుల క్రింద లెక్క. కాని మనలో ప్రొద్దుటే నిద్రలేచి నీళ్లు త్రాగేవారు ఎంత మంది వున్నారు? మనం ప్రొద్దుపొడిస్తే కాఫీ, టీలు, ప్రొద్దెక్కితే కోకాకోలా, పెప్సీ-కోలా, ప్రొద్దుగ్రుంకితే బారు - బీరుకు



డా॥ యం.పెంచలరెడ్డి M.D., DCP
రోగనిర్ధారణ శాస్త్రము మరియు స్థూలకాయము నివారణ నిపుణులు
ఒబెసిటీ క్లినిక్ - 2000 A.D
ఇందిరాభవన్ రోడ్డు, నెల్లూరు
ఫోన్: 0861 - 2324405

బాగా అలవాటుపడిపోయాం. నేడు మనకు త్రాగడానికి గుక్కెడు మంచినీళ్లు దొరకడం లేదు. కాని మద్యం సీసాలు మస్తుగా దొరుకుతున్నాయి. మన స్వర్ణాంధ్ర ప్రదేశ్ అక్షర క్రమంలోనే గాకుండా మద్యం అమ్మకాలలో కూడా ప్రథమ స్థానంలో నిల్చింది. నగరాలలో మన (అ)భాగ్యనగరం ఫస్ట్! జిల్లాలలో నెల్లూరు జిల్లాకు మొదటిస్థానం! త్రాగే డబ్బుతో ఎన్నో ఖారీ నీటిపారుదల ప్రాజెక్టులను కట్టవచ్చు. కళ్లు తెరవండి. కల్లు మానండి. మద్య పానాన్ని మట్టుపెట్టండి. జల సంరక్షణ ఉద్యమాన్ని చేపట్టండి.

సినిమా

# బిపాషా నిషాలో జాన్

## ప్రేమను ప్రకటించిన హీరో

బెంగాలీ భామ, బాలీవుడ్‌లో శృంగార తారగా పేరు తెచ్చుకొన్న బిపాస బసును ఆమె ప్రియుడు జాన్ అబ్రహాం ఒక్క క్షణం వదలి వుండటం లేదు. బిపాస పద్మాలయా ప్రొడక్షన్స్ నిర్మాత్వంలో తీస్తున్న చిత్రం షూటింగ్‌లో పాల్గొనేందుకు ఈ మధ్య తరచూ హైదరాబాద్ వస్తోంది. ఆమె వెనకాలే నిను చూడక నేనుండలేనంటూ జాన్ అబ్రహాం కూడా హైదరాబాదు వచ్చేస్తున్నాడు. ముంబాయిలోని జాన్ అబ్రహాం మిత్రులు హైదరాబాద్ అంత మంచి స్థలం కాదు. జాగ్రత్తగా వుండమనే సరికి జాన్ అబ్రహాం దినం మార్చి దినం హైదరాబాద్ వస్తున్నాడు. షూటింగులో వున్న బిపాసను కాగిలించుకొన్నంత పని చేస్తున్నాడట. ఇంతటి చక్కటి ముద్దు గుమ్మను వదిలి వుండను మనసెలా ఒప్పుతుందని సెట్‌లో కనపడిన విలేఖరుల ముందు వుపన్యాసం దంచుతున్నాడట.

రోజాపూలు ఫేం హీరో శ్రీరాం తెలుగులో ఈనందినిర్వ్ణ సంస్థ చిత్రంలో నటిస్తున్నాడు. తెలుగువాడైన శ్రీరాం తమిళంలో హీరోగా నటించిన నాలుగు చిత్రాలు విజయవంతమయ్యాయి. షూటింగ్ గ్యాప్‌లో శ్రీరాం పిచ్చాపాటిగా మాట్లాడుతూ కళకు భాషాభేదాలు లేకపోబట్టి తమిళులు తనను అభిమానిస్తున్నట్లు చెప్పారు. హనుమాన్ బంకన్ హీరోయిన్ స్నేహతో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తున్నట్లు వార్తలొస్తున్నాయంటే - ఎవరూ ప్రేమలో పడాలని బయలు దేరరని, ఎవరైనా అలా పడతామనుకొంటే అది వాళ్ల భ్రమేనన్నాడు. ప్రేమ వెతుక్కొంటూ వచ్చినప్పుడు స్వీకరించక తప్పదన్నాడు. ప్రతి వ్యక్తి లైఫ్‌లో ఎవర్నో

తరవ 11వ పేజీలో



'సెంహాద్రి'లో భూమిక, ఎన్టీఆర్

# మనీ కోసం మనీషా పాట్లు

నేపాలీ సుందరి మనీషా కొయిరాల నిర్మాతగా మారింది. పైసా వసూల్ చిత్ర నిర్మాణానికి పూనుకొంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో విడుదల చేస్తానని కూడా ప్రకటించింది. హఠాత్తుగా నిర్మాతగా ఎందుకు మారారని ఆమె నడిగితే డబ్బు సంపాదించేందుకేనంది. జితేంద్ర, మహేష్‌భట్‌ల కుమార్తెలు ఏక్తాకపూర్, పూజాభట్‌లు చిన్న వయస్సులోనే చిత్ర నిర్మాణం వైపు వెళ్లి బాగా సంపాదించారు. వీరిద్దరినీ స్ఫూర్తిగా తీసుకొని చిత్రాన్ని తీస్తున్నానంది. నటన కన్నా చిత్ర నిర్మాణమే ఎక్కడలేని సంతోషాన్నిస్తుందని, మనీషా చెబుతుంటే, అవకాశాలు లేకే మనీషా నిర్మాతగా మారిందని బాలీవుడ్ జనం చెవులు కొరుక్కొంటున్నారు.

## రాశి ఆనందం

తాను మంచి అందగత్తెనైనప్పటికీ అగ్రహీరోల సరసన హీరోయిన్‌గా నటించే అవకాశం తనకు రావడం లేదని "రాశి" తెగ బాధపడుతుండేది. నిజంలో వ్యాంప్ పాత్ర పోషించిన రాశికి, ఇప్పుడు చిరంజీవితో నటించే అవకాశం రావడంతో చాలా ఆనందపడుతోంది. సంవత్సరానికి నేను సగటున ఎనిమిది సినిమాలు చేసినా పెద్ద హీరోలు, బ్యానర్స్‌లో అవకాశాలు రావడం లేదు. నేను నటించిన సినిమాలు కూడా ఆశించిన స్థాయిలో సక్సెస్‌లు కాకపోవడం వల్ల పెద్ద గుర్తింపు రాలేదు. గ్లామర్ హీరోయిన్స్ విషయాన్ని ప్రక్కన పెడితే, ఫెర్ఫార్మెన్స్ హీరోయిన్స్ కెరీర్‌లో ఈ రకమైన అప్ అండ్ డౌన్స్ సర్వసాధారణం. అయితే వీళ్ల కెరీర్ స్పాన్ ఎక్కువనే విషయం మరవకూడదు. గ్లామర్ హీరోయిన్ ఒకటి, రెండు ఫ్లాప్స్ రాగానే కనుమరుగవుతుంది. కాని పెర్ఫార్మెన్స్ హీరోయిన్లకు కొద్ది కాలం సక్సెస్‌లు లేకపోయినా వచ్చే నష్టమేమీ లేదని, తాను ప్రస్తుతం ఇదే స్థితిలో వున్నానని వివరించింది.

# నాగార్జునతో ఆర్తి

హీరోయిన్ ఆర్తి అగర్వాల్ తెలుగు తెరంగ్రేటం చేసిన కొద్దికాలంలోనే అగ్ర హీరోలు చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, మహేష్‌బాబుల సరసన నటించింది. కాని నాగార్జునతో నటించే ఛాన్స్ ఇన్నాళ్లు రాలేదు. నెల్లూరీయుడు శివప్రసాద్‌రెడ్డి నాగార్జున హీరోగా వివిఎస్.ఆదిత్య దర్శకత్వంలో తీస్తున్న 'అతను మగాడు' చిత్రంలో హీరోయిన్లుగా ఆర్తిఅగర్వాల్, త్రిషలను ఎంపిక చేశారు. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లేను నెల్లూరీయుడు బలదంకి సుధాకర్ సమకూరుస్తున్నాడు.

## కలసిన కుటుంబం

మహానటుడు రాజ్‌కపూర్ పెద్ద కుమారుడు రణధీర్ కపూర్, బబితలు చాలా రోజులుగా వేరు వేరుగావున్నారు. వారి కుమార్తెలు కరిష్మా, కరీనా కపూర్లు మాత్రం బబితతోనే వున్నారు. అమితాబ్ కుమారుడు అభిషేక్‌కు కరిష్మాకు కుదిరిన పెళ్లి సంబంధం బబిత, రణధీర్ కపూర్ విడిగా వుండడం వల్ల చెడిపోయింది. కాని ఇటీవల వీళ్లంతా ముంబాయిలో జరిగిన ఒక వేడుకలో ఒకటయ్యారు. రణధీర్ కపూర్, బబితల మధ్య పొరపొచ్చాలు తొలగించుకొన్నారట. కరీనా అయితే ఈ సంతోష సమాచారంతో ఉబ్బితబ్బిబై ఒక లగ్జరీ కారును తల్లితండ్రులకు బహూకరించిందట.

## ఇండియాకు జాకీచాన్

కుంగ్‌ఫూ, కరాటే విద్యలను ప్రదర్శించే చిత్రాలు తీస్తూ ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న హాంకాంగ్ హీరో జాకీచాన్ ఇండియాకు వస్తున్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం షూటింగ్ ఫిబ్రవరిలో జైపూర్ ప్రాంతాల్లో జరుగనుంది. 300కోట్ల వ్యయంతో జాకీచాన్, మునీష్ భట్ కలసి

తరవ 11వపేజీలో

# నిదానమే విజయ సోపానం

ఉదయ్‌కిరణ్ ఈ మధ్య సెలెక్టివ్ చిత్రాల్లో మాత్రమే నటిస్తున్నాడు. దీనికి కారణమడిగితే సినిమా, సినిమాకు మధ్య గ్యాప్ అవసరమన్నాడు. ఒక మంచి కథ కోసం ఒక్కోసారి చాలా రోజులు వేచి చూడక తప్పదు; ఒక్కోసారి మొదటి సిట్టింగ్‌లోనే దొరకవచ్చు; గత ఏడాది నా చిత్రాలు ఎక్కువగా విడుదలయ్యాయి; ఎక్కువ అందుబాటులో వుండే వస్తువుకు డిమాండ్ కూడా వుండదన్న సూత్రం ఆర్టిస్టులకూ వర్తిస్తుంది. 'చిత్రం' సినిమా తర్వాత దాదాపు సంవత్సరం పాటు గ్యాప్ తీసుకొన్నాను. అదే నా కెరీర్ మలుపు తిరగడానికి కారణమైంది. ఇప్పుడు తీసుకొన్న గ్యాప్ మంచి కథల కోసం. ఫిజికల్‌గా నాలో మార్పు ప్రేక్షకులకు చూపించాలన్నది నా అభిప్రాయం. వరుసగా షూటింగులు చేస్తుంటే నా గూర్చి నేను ఆలోచించడానికి కూడా సమయం వుండటం లేదు. దీని వల్ల కథల విషయంలో నేను ఏకాగ్రత చూపించడానికి అవకాశం దొరకడం లేదన్నాడు. ఇక నుండి ప్రతి సినిమా విడుదలకు కనీసం వంద రోజులు గ్యాప్ వుండేలా చూసుకోవాలనుకొంటున్నట్లు చెప్పాడు.

## స్పెషల్ సెన్సార్ బోర్డు

ఈ మధ్య సినిమాల్లో శృంగారం, హింసాత్మక సన్నివేశాలు మితిమీరి పోవడంతో కేంద్ర ప్రభుత్వంలో ఆందోళన మొదలయ్యింది. ఈ వ్యవహారాలను నియంత్రించను సెన్సార్ బోర్డుకు అనుబంధంగా ఒక స్పెషల్ బోర్డును ఏర్పాటు చేసే ఆలోచనలో ఉంది. ఈ బోర్డుకు సినిమాల్లో అశ్లీలంతో పాటు ప్రైవేటు మ్యూజిక్ ఆల్బమ్స్, సీరియల్స్‌లోని సన్నివేశాలను అదుపు చేసే అధికారం ఇస్తున్నారు. స్పెషల్ సెన్సార్ బోర్డు వ్యవహారాన్ని లోక్‌సభ స్పీకర్ మనోహర్ జోషి ప్రతిపాదిస్తున్న దృష్ట్యా ప్రైవేట్ టివి ఛానల్స్‌లో విచ్చలవిడి ప్రసారాలు తగ్గే అవకాశం వుంది.

## జాతీయ అవార్డుకు ఇంద్ర చిత్రం సిఫార్సు

ఫ్యాక్షనిజం కథాంశంగా - హీరో చిరంజీవి, ఇద్దరు హీరోయిన్ల అందచందాల ప్రదర్శనకు వేదికైన ఇంద్ర చిత్రాన్ని ఈసారి జాతీయ పురస్కారాల కోసం ఫిలిమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎంపిక చేసింది. పూర్తి వినోదాన్ని పంచి, పాపులర్ అయిన నాలుగు దక్షిణ భారతీయ భాషా చిత్రాలుగా తమిళంలో రన్, కన్నడంలో తవరిగెబా తంగి, మళయాళంలో మిసం మాధవన్‌ను ఎంపిక చేశారు. హిందీలో దేవదాస్, రాజ్, హమ్ రాజ్ చిత్రాలున్నాయి. జాతీయ అవార్డులకు ఎలువలు లేని చిత్రాలను ఫిలిమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎంపిక చేయడం చర్చనీయాంశమయ్యింది.

# ఒకరాజు - ఒకరాణి - ఒక మోస్తరు

"ఒకరాజు - ఒకరాణి" అనగానే ఇది ఏదో జానపద చిత్రమనో, లేక పౌరాణిక చిత్రమనో అని అనుకునే ప్రమాదముంది. జానపద, పౌరాణిక ధోరణిలో పేరు పెట్టినా ఇది ఒక సాంఘిక చిత్రమే. ఈ చిత్రంలోని రాజుకు నెత్తి మీద కిరీటం, రథసారధులు, వందిమాగధులూ ఇవేమీ లేవు. అతను సాంఘిక చిత్రంలోని మామూలు కథానాయకుడు. అదే విధంగా ఈ చిత్రంలోని రాణిక రత్నకిరీటంగాని, రాణి దర్జాగాని వుండదు. కథానాయిక - ప్రీతి, నాయకుడు -రవి గాఢంగా ప్రేమించుకుంటారు. వారిద్దరి ప్రేమ అంతై, ఇంతై, ఇంతింతై ఒక సామ్రాజ్యంగా విస్తరించుకుంటుంది. ఆ ప్రేమ సామ్రాజ్యానికి రవి రాజుగాను, ప్రీతి రాణిగాను వ్యవహరిస్తారు. వారి ప్రేమకు అడ్డు తగిలే వ్యక్తులను, ఎదురయ్యే సమస్యలను రవి ఒక రాజకుమారుడిలా ధైర్యంతో ఎదిరించి పోరాడి తన రాణిని గెలుచుకుంటాడు. రవిగా రవితేజ, ప్రీతిగా సమిత నటించారు. ఎం.యోగి ఈ చిత్రానికి దర్శకత్వం వహించడమేగాక, కథ, స్క్రీన్‌ప్లే కూడా వ్రాశాడు. ఇది వరకు రవితేజ నటించిన ప్రేమ కథా చిత్రాల ధోరణి ఈ చిత్రంలోనూ కనిపిస్తుంది. అంతా పాత పంథా.

రవి (రవితేజ) పైలట్ కావాలనుకుంటాడు. కాని కొన్ని పరిస్థితుల ప్రభావం వల్ల బిజినెస్ మాగ్నెట్ అవుతాడు. అతనిది రాజీపడే మనస్తత్వం కాదు. తనకు కావలసినదాన్ని ఎలాగైనా సాధించాలనే పట్టుదల గలవాడు. ప్రీతి

## చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

(సమిత) చురుకుదనం గుర్తించిన రవి ఆశ్చర్యపోతాడు. అబ్బా భలే వుందని ఆమెను మనసులో నిలుపుకుంటాడు. ఒకసారి రవి బూట్ల పాపులో యజమానితో వాదించిన తీరు, అతని తీరు చూసిన ప్రీతి అతను కుంటబడ్డలు కొట్టినట్టు మాట్లాడే కరుకైన వ్యక్తిగా ఊహించుకుంటుంది. అతనిపై మనసు నిలుపుకుంటుంది.

ప్రీతి తండ్రి (తనికెళ్ల భరణి) పోలీస్ కమీషనర్. ప్రీతి, రవిని ప్రేమించి పెళ్లి చేసుకోవటం అతనికి ఇష్టం లేదు. దానికొక నేపథ్యం వుంది. అతని పెద్ద కుమార్తె ఒకతన్ని ప్రేమించి పెళ్లి చేసుకుంది. పెళ్లి చేసుకున్న అతను ఆ అమ్మాయిని హింసించి చంపేస్తాడు. అందువల్ల పోలీస్ కమీషనర్‌కు ప్రేమ పెళ్లిళ్ల మీద నమ్మకం లేదు. ఈ సంఘటన తండ్రి నుంచి తెలుసుకొన్న ప్రీతి, ప్రేమ పెళ్లికి స్పష్టం చెప్తుంది. రవిని దూరంగా వెళ్లి పొమ్మంటుంది. కమీషనర్ ప్రీతికి మేల్కొపె అనే కోటీశ్వరుడి కొడుకు సంబంధం కుదురుస్తాడు. అది తెలుసుకున్న రవి ఆ సంబంధం చెడగొట్టాడు. రవి బారి నుంచి ప్రీతిని కాపాడేందుకు ఆమె తండ్రి ఎవ్వరికీ తెలియనీకుండా చెంచల్‌గూడా జైల్లో ఒక సెల్‌లో దాచిపెట్టాడు. అది తెలుసుకున్న రవి జైలు గోడలు దూకి అక్కడి పోలీసులను చితకబాది, ప్రీతిని తీసుకొని పారిపోతూ వుంటాడు. వారిని వెంటాడి పోలీసులు కాల్పులు జరుపుతారు. రవి గాఢమైన ప్రేమను గుర్తించిన కమీషనర్, వారిపై కాల్పుల జరగనీయ

తరవ 11వ పేజీలో

# వారఫలాలు

తేది5.7.2003 నుండి 11.7.2003 వరకు వృషభంలో రాహువు; మిధునంలో రవి, బుధ, శని, శుక్రులు; కర్కాటకంలో గురువు; వృశ్చికంలో కేతువు; కుంభంలో కుజుడు; సింహ, కన్య, తుల, వృశ్చికాలలో చంద్రుడు సంచరిస్తారు.

## మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పాదం)

వారాంతంలో అనారోగ్య బాధలుంటాయి. కుటుంబంలో స్వల్పంగా ఆర్థిక, అనారోగ్య బాధలుంటాయి. సోదరుల, మిత్రుల సహకారంతో అనుకున్న పనులు పూర్తి చేస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు, శుభకార్య ప్రయత్నాలు అనుకూలించగలవు. ఆర్థిక పరిస్థితి బాగానే వుంటుంది. రాజకీయంగా పనిచేసే వారికి ఆటంకాలుంటాయి. కేసులు, అన్ని వ్యవహారాలు సర్దుబాటు కోస్తాయి. అనుకున్న పనులు జరగడం, ఉపయోగపడే ఆలోచనలు చేయడం ఉంటుంది. ఆకస్మిక ఆదాయం, వారం చివర శుభవార్తలు వినడం జరుగుతుంది.

## వృషభం

(కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2పాదాలు)

ఆర్థిక పరిస్థితి బాగుంటుంది. ఆదాయం పెరుగుతుంది. పలుకుబడితో అనుకున్న పనులు సాధించుకొంటారు. అయితే అన్నిట్లో వత్తిడి ఎక్కువ. సన్నిహితులు మిమ్మల్ని ఇబ్బంది పెట్టవచ్చు. ఎదురుచూసే అవకాశం పొందుతారు. దూరప్రయాణాలు చేస్తారు. వ్యాపార భాగస్వామ్య అవకాశం దొరకవచ్చు. మిత్రులకు, బంధువులకు సహాయం చేస్తారు. మంచి వాళ్లను మాత్రం పోగొట్టుకోవద్దు. ఉద్యోగులకు అన్ని విధాల సహకారం ఉండినా, కార్యభారం తప్పదు. ప్రముఖుల పరిచయం పెరుగుతుంది. విద్యాప్రగతి బాగుంటుంది. రాజకీయవర్గాలకు బాధలుంటాయి.

## మిధునం

(మృగశిర 3,4పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పాదాలు)

వ్యవహార, ఆర్థిక సమస్యల నుండి బయటపడతారు. బాకీలు స్వల్పంగా వసూలు కాగలవు. ఉద్యోగవకాశాలు బాగుంటాయి. కుటుంబ సౌఖ్యం పొందుతారు. పనులనుకూలించి, సమర్థవంతంగా నిర్వహణ జరుపుతారు. ఉద్యోగులకు, రాజకీయ వర్గాలకు పలుకుబడి, ప్రాబల్యం బాగుంటుంది. స్థానమార్పుంటుంది. రుణాలు పొందుతారు. సిరాస్తులపై ఆదాయం పొందుతారు. దైవ, సన్మాన కార్యక్రమాలలో పాల్గొంటారు. ఒక మంచి వార్త వింటారు. గొప్ప లక్ష్యాలకై ఖర్చులు పెంచుకుంటారు. శ్వాసకోశ్యర్మత బుండవచ్చు. వారాంతంలో మంచి నిర్ణయాలు తీసుకొంటారు.

## కర్కాటకం

(పునర్వసు 4పాదం, పుష్య, ఆశ్లేష)

డబ్బు సమస్యలు, ఆర్థిక సర్దుబాట్లు కష్టం కలిగిస్తాయి. బంధువర్గంలో వారికి ఇబ్బందులు, అనారోగ్యం ఉంటుంది. వస్తు నష్టం, వాహనాలు, ఇంటి రిపేర్లు ఉండవచ్చు. శ్రమకు తగ్గ ఫలితం మాత్రం ఉండదు. అప్పులు తీసికొనవలసి రావచ్చు. వ్యాపార నిర్వహణలో అగచాట్లు పడతారు. కొన్ని ఓపికగా పనులు చేస్తే తప్ప, లేకుంటే తగాదాలు రావచ్చు. ఉద్యోగులకు తృప్తికరంగా పరిస్థితులుండవు. అధికారుల వేధింపు లుండవచ్చు. పెట్టుబడి రంగాలలో డబ్బు పెట్టిన వారికి బాధలుంటాయి. అనుకున్న పనులు సరిగా జరగవు.

## సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1పాదం)

ఆర్థిక పరిస్థితి కొంత వరకు బాగుంటుంది. కాని ఏదో విధంగా ఖర్చులు పెడుతూనే వుంటారు. పనులు మాత్రం సరిగానే జరుగుతుంటాయి. ఆర్థికావకాశాలు అందుబాటులోకి వస్తాయి. ఉద్యోగులకు అనుకూల సమయం. అధికారుల వద్ద గుర్తింపు ఉంటుంది. అన్ని వ్యవహారాలు, కేసులు వంటి సర్దుబాటు కాగలవు. ఉద్యోగార్థులకు అవకాశాలు నిర్ణయం కాగలవు. రాజకీయ ప్రాబల్యం పెరుగుతుంది. బిడ్డల వల్ల సమస్యలు కలుగవచ్చు. కొద్దిపాటి అనారోగ్యం వారం మధ్యలో ఉంటుంది. విద్యాప్రగతి బాగుంటుంది.

## కన్య

(ఉత్తర 2,3,4పాదాలు, హస్త, చిత్త 1,2పాదాలు)

కొన్ని రుణాలు సర్దుబాటు చేయడం, మరి అవసరానికి రుణం చేయడం జరుగుతుంది. వ్యాపార వృత్తి, ఉద్యోగాలలో వున్న వారికి ఆర్థికంగా అనుకూలంగానే జరిగిపోతుంది. అనుకున్న పనులు కూడా సవ్యంగా జరుగుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు. ఉద్యోగులకు మార్పులు, అధికారుల సహకారం బాగుంటుంది. సాంస్కృతిక రంగాల వారికి అవకాశాలు, రాజకీయ వర్గాలకు బలప్రదర్శన, పలుకుబడి బాగుంటుంది. కండరాల నొప్పుల వంటి రుగ్మతలుంటాయి.

### పంచాంగం

10తేది గురువారం తొలిఏకాదశి పర్వదినం. చాతుర్మాస్యవ్రతారంభం. మిధునాపాదం కావున శూన్యమాసం.

జూలై తిథులు
ఆషాఢ శుద్ధ

| | | | |
|---|---|---|---|
| తేది5 | శని | షష్టి రా | 8.50గం.లకు |
| తేది6 | ఆది | సప్తమి రా | 7.00గం.లకు |
| తేది7 | సోమ | అష్టమి సా | 4.50గం.లకు |
| తేది8 | మంగళ | నవమి ప | 2.30గం.లకు |
| తేది9 | బుధ | దశమి ప | 12.10గం.లకు |
| తేది10 | గురు | ఏకాదశి ఉ | 9.45గం.లకు |
| తేది11 | శుక్ర | ద్వాదశి ఉ | 7.10గం.లకు |

స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఏ

## తుల

(చిత్త 3,4పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3పాదాలు)

బంధుమిత్రుల సహకారంతో సమస్యలు చక్కబడగలవు. వృత్తి, వ్యాపార రంగాలలో ఆదాయం బాగుంటుంది. కుటుంబ సభ్యులలో ఒకరిద్దరు అనారోగ్యంతో బాధపడతారు. అప్పుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తారు. వస్తు నష్టం ఉంటుంది జాగ్రత్త. ఉద్యోగులకు అనుకూలత, అధికారుల సహకారం బాగుంటుంది. రాజకీయ, పరిశ్రమల నిర్వాహకులకు ప్రత్యర్థి, ప్రభుత్వ బాధలుంటాయి. అయినా ప్రమాదం రాదు. విద్యావ్యాసంగాలు బాగుంటాయి. అనుకున్న పనులు జరుపుకోగలిగిన తృప్తి ఉంటుంది.

## వృశ్చికం

(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఆర్థికంగా సంకట స్థితిలో పడతారు. ఖర్చులు పెరిగిపోతాయి. అసహనం, ఆందోళన ఎక్కువగా ఉంటుంది. పనులన్ని నిదానంగా సాగుతాయి. కుటుంబంలో కొద్దిపాటి విభేదాలు చోటుచేసుకొంటాయి. వ్యాపార అవకాశాలు, పెద్ద పెట్టుబడులుండు అవకాశాలు తగ్గుతాయి. రాజకీయ ప్రతిష్ట దెబ్బతినవచ్చు. అధికారగణంతో సమస్యలుంటాయి. ఉద్యోగులకు పనిభారం ఎక్కువ. సాంస్కృతిక, దైవ కార్యాలలో పాల్గొంటారు. ఆకస్మిక ప్రయాణాలుంటాయి. విద్యాప్రగతి బాగుంటుంది. ఆరోగ్యం సరిగా ఉండదు. అప్పు, డబ్బు వ్యవహారాలు జాగ్రత్త.

## ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

ఆదాయం, ఖర్చులు సమానంగా ఉండవచ్చు. కుటుంబ వ్యయం, అనారోగ్యం వల్ల ఖర్చులుండవచ్చు. వాణిజ్యం, కాంట్రాక్టుల వంటి వాటిలో అవకాశాలు రావచ్చు. సిరాస్తులపై ఆదాయం బాగుంటుంది. ఉద్యోగులకు మంచి గుర్తింపు, అధికారుల సహకారం, స్థానమార్పులుంటాయి. వారాంతంలో ఆరోగ్య లోపం, అనుకోని ఆకస్మిక ప్రయాణాలుంటాయి. పెండింగ్ సమస్యలు పరిష్కారదిశగా ముందుకు సాగుతాయి. సహచరుల వల్ల ఒకటి రెండు ఇబ్బందులు కలుగవచ్చు. విద్యా, వ్యాసంగాలు బాగుంటాయి.

## మకరం

(ఉత్తరాషాఢ 2,3,4పాదాలు, శ్రవణ ధనిష్ఠ 1,2పాదాలు)

ముఖ్యమైన మీ పనులు అనుకూలంగా ముందుకు సాగుతాయి. కొత్త వస్తువులు కొంటారు. అధికారుల వల్ల సహాయం పొందుతారు. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులుంటాయి. ఆదాయ, వ్యయాలు సహజంగా ఉంటాయి. రాజకీయ వర్గాలకు, పేర్లు, పెట్టుబడి వర్గాలకు పరిస్థితి బాగుండదు. అనుకున్న పనులు కొంత వరకు పొందుతారు. తండ్రివర్గ బంధువులకు అనారోగ్య బాధలుండవచ్చు. వాణిజ్యపరంగా అవకాశాలు దెబ్బతినవచ్చు. విద్యాప్రగతి బాగుంటుంది. దైవకార్యాలలో పాల్గొంటారు. వారాంతంలో మంచి వార్త వింటారు.

## కుంభం

(ధనిష్ఠ 3,4పాదాలు, శతభిష, పూర్వాభాద్ర 1,2,3పాదాలు)

వృత్తి, వ్యాపారాలందు మంచి ప్రగతి ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. కాని కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. జరగవలసిన పనులందు అనుకూలత వస్తుంది. నూతన వస్తు, వాహనాలు కొనడంగాని, సిరాస్తులు బేరసారాలుగాని జరగవచ్చు. కుటుంబ సభ్యులకు అనారోగ్య బాధలుండవచ్చు. కేసులు, పెండింగ్ వ్యవహారాలు ఒక మార్గాన పడి సర్దుబాటుకొస్తాయి. అధికార ప్రయాణాలు, రాజకీయ ప్రాబల్యం పెరగడం ఉంటుంది. విద్యార్థులకు మంచి ప్రగతి ఉంటుంది.

## మీనం

(పూర్వాభాద్ర 4పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

ఆదాయం బాగుంటుంది. ఇతరుల పనులుగాని, మీ పనులుగాని సమర్థవంతంగా నిర్వహిస్తారు. శుభకార్య నిర్ణయాలు జరుగవచ్చు. వ్యాపారవృద్ధి, రుణ సౌకర్యాలు పొందడం, పెట్టుబడుల మీద రాబడి లభించడం జరుగుతుంది. ఉద్యోగవకాశాలు, దూర ప్రయాణాలు నిర్ణయం కావచ్చు. తగాదాలుంటే రాజీకి వస్తాయి. కుటుంబ సౌఖ్యం బాగుంటుంది. బద్ధతను ఇతరులపై నెట్టివేస్తారు. విద్యాప్రగతి బాగుంటుంది. వారం మధ్యలో స్వల్ప అనారోగ్యం ఉంటుంది. అధికారుల సహకారం, గుర్తింపు ఉద్యోగులకుంటుంది.

# జనవాణి

3వ పేజీ తరువాయి

వర్గం ఇప్పుడు లేదని కొందరు కౌన్సిలర్లు మాట్లాడడం సబబు కాదు.

నెల్లూరు ఎస్.దశరథరామయ్య

## బాలాజీనగర్‌లో వీధులకు పేర్లు పెట్టండి

నెల్లూరు పట్టణంలోని తూర్పు ప్రాంతాలైన బాలాజీనగర్, ఏసినగర్ బాగా విస్తరించాయి. లెక్కలేనన్ని వీధులు ఏర్పడ్డాయి. అయినా వీటికి పేర్లు లేవు. పాతకాలపు కొండ గుర్తుగా కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు, పిండిమిల్లు, పాలబూత్ సెంటర్, స్టీల్ ఫ్యాక్టరీ వీధి, గాడ హాస్టల్ సెంటర్ల వరకే పేర్లు పరిమితమయ్యాయి. దీని వల్ల బాలాజీనగర్, ఏసినగర్‌లలో చిరునామాలు తెలుసుకోవడం కష్టంగా పరిణమించింది. మునిసిపాలిటీ ఈ ప్రాంతంలోని వీధులకు పేర్లు పెట్టేందుకు ఉపక్రమించాలి.

నెల్లూరు బి.పట్టాభిరామయ్య

## కూరగాయలు కొనేట్లు లేవు

కూరగాయల ధరలు ఈ మధ్య విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు వీటిని కొని తినేటట్లు లేదు. కూరగాయలు పండే ప్రాంతాల నుంచి నెల్లూరు మార్కెటింగ్ కమిటీ తెప్పించి అమ్మే ఏర్పాట్లు చేయాలి. ఈ విషయంలో కలెక్టర్ జోక్యం చేసుకొంటే బాగుంటుంది.

కులూరు సాధుకృష్ణప్రసాద్

## వైఎస్ పాదయాత్రతో కాంగ్రెస్‌కు జీవం

కాంగ్రెస్ శాసనసభా పక్ష నాయకుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి చేసిన పాదయాత్ర వల్ల రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జీవం పోసుకొన్నది. ఈ పాదయాత్రలో వర్గాలకతీతంగా పార్టీలోని అందరు నేతలు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు ఈ యాత్రల వల్ల రాష్ట్రవ్యాప్తంగా తెలిశాయి. చారిత్రాత్మక యాత్రతో రాజశేఖర్‌రెడ్డి రాష్ట్ర ప్రజల హృదయాల్లో కలకాలం గుర్తుండిపోతారు.

కావలి ఎస్.బాబు

## 50 ఏళ్ల క్రితం

3వ పేజీ తరువాయి

కూడా ఎన్నికల ద్వారా గాక నియమించడం వల్లనే కొంత ప్రయోజనముండునేమో?

పాత కాంగ్రెస్ వారు పెద్దవారై అలసి పోయి ఉండ లేదు. కొత్తవారిని సేకరించుట లేదు. విద్యార్థులకు రాజకీయ ప్రవేశం వుండకూడదని కాంగ్రెస్ పెద్దలంటుంటే, కమ్యూనిస్టులు ఆ వర్గాన్నే చేర్చుకొని ముందుకురుకుతున్నారు. వేసవి పాఠశాలలు పెట్టి కొత్త వారిని చేర్చుకొని వారికి రాజకీయ విజ్ఞానాన్ని కలిగించడం అవసరం.

### చెంచురామానాయుడు

బోర్డు అధ్యక్షుడు శ్రీ చెంచురామానాయుడు గారిని గూర్చి ముచ్చటిస్తూ, ఈ మూడు నాలుగు సంవత్సరాల పరిపాలన నీతిగా సమర్థనీయంగా నిర్వహించడం ముదావహమని, ఆయన కొనసాగించదలంకారుడని, తన నాలుగు ... అదుపులో పెట్టకొడమే ఆయనలోని గొప్పతనమని, దాని వల్లనే, ఆయనకు ... గిరికులు కూడా తక్కువ వుంటారని అన్నారు. వీరి హయాంలో హైస్కూళ్లు విరివిగా పెంపొందాయని, బుచ్చి వగైరా చోట్ల హైస్కూళ్లకు, మంచి భవనాలు కూడా వీరి హయాంలోనే నిర్మించబడ్డాయని, తన స్వగ్రామమందలి బుచ్చి హైస్కూలుకు భవనం నిర్మించిన నాయుడుగారి పేరు తన మనుమలు, వారి మనుమలు స్మరించగలరని, దానికి తాను ఆ ఫిర్కా సభ్యుడు దశయ్య గారికి కృతజ్ఞులమని తెల్పిరి. నాయుడు గారి మీద ఎక్కు విమర్శవుంటే వుండవచ్చునని, అది కందుకూరు తాలూకాకు ఎక్కువ సౌకర్యాలు ...చేసుకున్నాడనే ఆక్షేపణగా వుంటుందని, కాని దానిని తాను సమర్ధించే వాణ్ణిగనుక అది విమర్శగా తీసుకోనని గోపాలరెడ్డి గారన్నారు. ఎప్పుడు నెల్లూరు, కోవూరు తాలూకాల వారు అధ్యక్షులుగా వుండినారేగాని, వెనుకబడిన తాలూకాల తరపున ప్రథమ అధ్యక్షుడు చెంచురామానాయుడు గారేనని, అలాంటప్పుడు వెనుకబడిన తాలూకాలకు కొంత సౌకర్యాలు కలుగజేసుకున్నా ఆక్షేపించతగిందిగాదని, ఉద్ఘాటించారు. ఇందుకూరుపేట, చిట్టగుంటలలో హైస్కూలు స్థాపిస్తే, జిల్లాలో మరో పది సంవత్సరాలు హైస్కూళ్ల అవసరముండదని తాను సలహా యిచ్చానని, అట్లనే యిందుకూరుపేటలో శ్రీ మాగుంట కోటారెడ్డి గారి ఔదార్యం వల్ల ప్రైవేటు మేనేజిమెంటులో ఒక హైస్కూలు స్థాపించబడిందని, చిట్టగుంటలో గూడా ఒక హైస్కూలు నెలకొల్పబడిందని యివి రెండూ గూడా చెంచురామానాయుడి గారి హయాంలోనే జరగడం ప్రశంసార్హమని గోపాలరెడ్డి గారన్నారు.

### బ్రాహ్మణ పిల్లల హాస్టల్

వెన్నెలకంటి రాఘవయ్య గారు బ్రాహ్మణ పిల్లల హాస్టలు స్థాపనోత్సుకతలో వున్నారనీ, ఆయన ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ, బ్రాహ్మణులెల్లరు సహాయపడమని శ్రీ చతుర్వేదుల రాఘవయ్య గారు వ్రాస్తున్నారు. చదువడంలో, విజ్ఞాన సంపాదనలో పేదతనంలో ముందుగుడు వేస్తున్న బ్రాహ్మణ పిల్లల విద్యాభ్యుదయానికి దోహద కృషి అత్యవసరమే కదా!

ఐతే వీరి విద్య న్యాయవృత్తికి, (న్యాయవాద వృత్తి కాదు సుమండీ) దేశాభ్యుదయానికి, లోక కళ్యాణానికి, త్యాగానికి, సంస్కృతికి, విజ్ఞానానికి, ఆధ్యాత్మికచింతనకు దారితీస్తూ భారత ప్రాచీన నాగరికత పరిమళిస్తూ ఆదర్శప్రాయంగా వుండేట్లు చేయగలిగినదిగా వుండడం మంచిది. అయితే అది ఒకనాడు సాధ్యమయ్యేది కాదు. కాని ఆయా ధర్మాన్ని అందుకునే మార్గంగా వుండగలిగేట్టు చూడాలి.

బ్రాహ్మడు పతనమైనందున దేశం పతనమైందనే సిద్ధాంతం చతుర్వేదుల రాఘవయ్య గారిది. అది నిజం. కావున ఏనాటికైనా ఆ శిథిల సంస్థ పునరుద్ధరణ అవసరం కదా!

### శివారెడ్డి కవిత్వం

#### జిల్లా కాంగ్రెస్

కేసురెడ్డి నల్ల చిన్నయ్య ఎక్కాకి లాత, ఎ.ని. పరువు లోకుమందు పాప భీతిమాని (వెనితొందు బొజవాడ, రాఘవయ్య మొదలు రంగ దొడు

# కథాసాహిత్యానికి భాష్య రూపం- గ్రామీణ జీవనాధార విధ్వంస ప్రతిబింబం!

దేవులపల్లి పబ్లికేషన్స్ వారి ప్రజాతంత్ర వర్తమాన సాహిత్య సంచిక 180పేజీలతో వెలసిన ఒక అభ్యుదయ కథా సాహిత్య విపంచిక. తెలుగు సాహిత్యం పలుకోణాలలో విస్తృతిని పొందిందనడానికి ఈ సాహిత్య సంచిక ప్రబల సాక్ష్యం. సృజనాత్మక సాహిత్యానికి పట్టుగొమ్మ కథా సాహిత్యం.

పాశ్చాత్య సంపర్కం వల్లనో, జాతీయతాభావోద్దీపన వల్లనో, సంఘంలో విస్తరిల్లిన భావపరిణామం వల్లనో ఆధునికయుగంలో తెలుగు వాఙ్మయం పలుకోణాలలో విస్తరిల్లింది. తరువాత తెలుగు కవిత్వం భావకవిత్వానికి తిరుగుబాటుగా; సామాజిక చైతన్యం పర్యవసానంగా మార్క్సువాదం ఆత్మ స్థానీయంగా; మానవతావాదం ప్రగతి శీలకమైన మార్పు ప్రధాన లక్షణంగా తెలుగులో అభ్యుదయ కవిత్వమవతరించింది. క్రమంగా సాహిత్యం పొందిన వివిధ వికాస పరిణామ దశలలో కథా సాహిత్యం ఒకటి.

ఈ సంచిక 20కి మించిన కథా వ్యాసాలు, గేయాలు ఉన్నాయి. అన్నీ అభ్యుదయ పథానికి నాంది పల్కుతున్నాయి.

కె. శ్రీనివాసన్ గారి వ్యాసంలో గోరటి వెంకన్న గేయాలు బీడుపోయిన తెలంగాణా గుండెలకు పదును పెడుతున్నాయి.

పల్లె కన్నీరుపెడుతుందో
కనిపించని కుట్రల తల్లో
బందీయైపోతుందో
కుమ్మరి వాముల తుమ్మలు
మొలిచెను
కమ్మరి కొలుముల దుమ్ము పేరెను.

అని తెలంగాణా గ్రామీణ జీవనాధార విధ్వంసాన్ని చక్కగా చిత్రీకరించారు. వట్టిపోయిన పల్లెలను, ఎండిపోయిన వనరులను ఎడారి కలబంద వనాలను కన్నులు చెమర్చేట్లు వర్ణించారు. ఇక కాత్యాయనీ గారి వ్యాసం స్త్రీవాద దళితవాద కవిత్వాలను విశ్లేషించారు. వివిధ ఉద్యమాలలోని స్త్రీల చరిత్రను తిరగవ్రాసే ప్రయత్నం స్త్రీవాదం చేసిందని; దళితవాద సాహిత్యం నిర్మాణాత్మం కాలేదని చెప్తూ కన్యాశుల్కంలో దళితపాత్ర లేకపోవడాన్ని గర్హించారు. ఇక వేల్చేరు నారాయణరావు గారి వ్యాసంలో సాహిత్య వ్యవస్థకు ఒక స్వతంత్ర సాంస్కృతిక సంస్థ, గౌరవప్రద చర్చావేదిక అవసరమన్నారు. చేకూరి వారి వ్యాసంలో ఆధునిక సాహిత్య విమర్శను ప్రభావితం చేసింది మార్క్సిస్టు వాదమని ఒక సాహిత్య ధోరణి ప్రబలంగా ప్రజ్వరిల్లాలంటే సామాజిక నేపథ్యం అవసరమన్నారు - ఇలా ఎందరో ప్రముఖులు నేటి సాహిత్యపు విలువలపై తమ వ్యాసాలలో వివిధ రకాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

శివజ్యోతి వారి కవితలో "నేనొక పరవళ్లు త్రొక్కే ప్రేమ నదిని ఎన్నో కోనల్ని వంకల్ని ఎత్తుపల్లాలను అధిగమిస్తాను" దినిలో ప్రేమ తత్త్వంలోని సమైక్యత ఆత్మీయత ఎంత పవిత్రమైందో వివరించారు.

శైలజ గారి కవితలో దుర్భర దారిద్ర్య జీవిత రేఖలలో నిరాశ నిస్పృహలను చక్కగా చిత్రించారు.

కన్నెగంటి వారి బ్రతుకు కథలో సెప్టెంబరు 11నాటి అమెరికా విధ్వంస ఘట్టాలకు అద్దం పట్టింది.

ఈ సంచిక కథా సాహిత్యానికి, స్త్రీవాద దళితవాద సాహిత్యాలకు భాష్య రూపాన్ని దాల్చినదై నేటి సాహిత్యంలో రావలసిన అభ్యుదయ పరిణామాల్ని గూర్చి విశ్లేషించింది. ఈ సంచిక పాఠక లోకంలో అగ్రతాంబూలం అందుకోవాలని ఆశిద్దాం.

**గ్రంథసమీక్ష**

**ప్రజాతంత్ర వర్తమాన సాహిత్య సంచిక**

సమీక్షకుడు
**డా. ఉడాలి నరసింహశాస్త్రి**

ప్రతులకు:ప్రజాతంత్ర సాహిత్య సంస్థ
3-2-6/5, బద్వీ కాలేజీ ప్రక్కన
కాచిగూడ, హైదరాబాద్-500 027



డాక్టర్డిగ్రీను పురస్కరించుకొని నెల్లూరు అంధుల విద్యాలయంలోని విద్యార్థులకు పళ్ళు పండ్లపరుతున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ పెంటపరమణారెడ్డి

## పైసలిస్తేనే

4వ పేజీ కొరవ

విచ్చేస్తారు. అగస్త్యరెడ్డి వెంకురెడ్డి, డాక్టర్ ఎం.వి.రమణయ్య, తిక్కవరపు సుకుమార్ రెడ్డి మాట్లాడుతారు. 1943 నుంచి సైకిల్‌నే ప్రయాణ సాధనంగా ఎన్నుకొన్న సేతురామిరెడ్డి ఈనాటికి సైకిల్ మీదనే తన ప్రజాహిత కార్యక్రమాలను నిర్వహించడం విశేషం.

## మలేషియా పంపిస్తానని మోసం చేసింది

విదేశాలకు పంపిస్తానని ఎంతో మందిని మోసం చేసిన ఒక మహిళ వుదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విజయవాడకు చెందిన సుశీల అనే యువతి, ఆమె భర్త సుధీర్‌నాయుడు ఇటీవల బాలాజీనగర్‌లో కాపురం పెట్టారు. తాము పేరు మోసిన ట్రావెల్ సంస్థకు ఏజంట్లమని ప్రచారం చేసుకొన్నారు. మలేసియాలో తమ బంధువుల కంపెనీ వుందని; అందులో నెల్లూరీయులకు మంచి అవకాశాలిస్తారని ఒకరిద్దరిని అక్కడకు పంపారు. మంచి జీతాలు, ఆదాయం వుంటుందని చేసిన ప్రచారంతో పలువురు ఉద్యోగులు సైతం ఉద్యోగాల కోసం వారింటి చుట్టూ తిరగ నారంభించారు. బొదలకూరు రోడ్డులో నివాసముంటున్న మునెయ్య, శిష్యులు చెరి డెబ్భైవేలు, గిడ్డంగి వీధికి చెందిన ప్రతాప్‌లు కలిసి 15మంది వద్ద పది లక్షలకుపైగా వసూలు చేసి వీరిచేతికిచ్చారు. గతంలో ఇక్కడ నుంచి వెళ్లిన వారు తమ పరిస్థితి దారుణంగా వుందని ఒక ఆడియో క్యాసెట్‌ను నెల్లూరుకు పంపడంతో వీరంతా అవాక్కయ్యారు. డబ్బులిచ్చిన వారంతా సుశీలను వెళ్లి తమ డబ్బు తిరిగిచ్చేయమన్నారు. చెన్నై వెళ్లి స్థితిగతులు తెలుసుకవస్తామని చెప్పిన సుశీల దంపతులు తిరిగి నెల్లూరు రాలేదు. మొత్తం మీద మలేషియాలో వుద్యోగాల మోజుతో నెల్లూరీయులు 20లక్షల మేర నష్టపోయారు.

## మార్కెటింగ్ చెక్‌పోస్టుల్లో తిష్టవేసిన అవినీతి

జిల్లాలో మార్కెటింగ్ శాఖ నేతృత్వంలో నడుస్తున్న చెక్‌పోస్టుల్లో అవినీతి తాండవిస్తున్నది. గతంలో జిల్లాలో 28 మార్కెట్ కమిటీ చెక్‌పోస్టులుండగా ప్రస్తుతం వాటిని 18కి తగ్గించారు. 11మార్కెట్ కమిటీల పరిధిలో వున్న 18చెక్‌పోస్టుల్లో ఈయేడాది 66కోట్ల రూపాయల మేర పన్ను రూపంలో వసూలు చేశారు. కాని ఖచ్చితమైన నిబంధనలు పాటిస్తే 100 కోట్ల వరకు వసూలు చేయవచ్చు. వ్యవసాయ పశుగణాల ఉత్పత్తులపై మార్కెటింగ్ కమిటీ చెక్‌పోస్టుల్లో ఒక శాతం పన్ను మార్కెటింగ్ శాఖకు, నాలుగు శాతం వాణిజ్య శాఖకువస్తుంది. కాని మార్కెటింగ్ కమిటీ చెక్‌పోస్టుల్లోని సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తుండడం వల్ల సగం ఉత్పత్తులు ఎటువంటి పన్ను లేకుండా పరాయి రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయి. రాత్రివేళల్లో మార్కెటింగ్ శాఖ చెక్‌పోస్టుల్లో అవినీతి తీవ్రరూపం దాల్చుతున్నది. మర్రిపాడు మండలం సందవరం, ఆత్మకూరు మండలం నెల్లూరుపాళెం, సంగం వద్ద వున్న చెక్‌పోస్టుల్లో ప్రైవేట్ సిబ్బందిని పెట్టడం వల్ల అవినీతికి అడ్డూ ఆపులేకుండా పోతోంది. నెల్లూరు పెన్నా బ్రిడ్జి, కొడవలూరు మార్కెటింగ్ కమిటీ చెక్‌పోస్టుల్లో అవినీతి రాజ్యమేలుతోంది. మార్కెటింగ్ శాఖ వున్నతాధికారులు ఈ వ్యవహారాలను పరిశీలించి చక్కదిద్దాల్సి వుంది.

## రోడ్డు ప్రమాదం జరిగితే పోలీసులకు పండగే

నెల్లూరు పట్టణం, శివారు ప్రాంతాల్లో ఏదైనా వాహన ప్రమాదం జరిగితే ట్రాఫిక్ పోలీసులకు పండుగలా తయారయ్యింది. ప్రమాదం చేసిన వ్యక్తి, ప్రమాదం బారిన పడిన వ్యక్తి నుంచి కూడా పోలీసులు బాగా వసూళ్లు చేస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడకు వెళ్లిన ట్రాఫిక్ ఎస్ఐలు, పోలీసులు డ్రైవర్ తప్పుందని ముందే చెప్పేస్తారు. అతను దొరికితే వీపు విమానం మోత మోగించాలంటారు. దీనికి భయపడిన డ్రైవర్ల నుంచి రెండు, మూడు వేలు గుంజుతున్నారు. ప్రమాదం చేసిన వాహనాలకు ఏదో ఒక కాగితం లేదని రెండువేలు, బ్రేక్ ఫెయిల్ అయ్యిందని రవాణాశాఖ బ్రేక్ ఇన్స్‌పెక్టర్ చేత రాయిస్తానని మరో మూడు వేలు గుంజేస్తున్నారు. బ్రేక్ ఇన్స్‌పెక్టర్ ప్రత్యేకంగా ఆయన తీసుకోవాల్సిన మొత్తం తీసుకొంటున్నారు. చనిపోయిన వ్యక్తులకు ఇన్సూరెన్స్ వచ్చేలా ఎఫ్ఐఆర్ రాయను నాలుగువేలు, యాక్సిడెంట్ చేసిన బండి రిలీజ్ సమయంలో మరికొంత మొత్తం పుచ్చుకొంటున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ర్యాష్ డ్రైవింగ్, మద్యం సేవించలేదని వ్రాసేందుకు మరో రకంగా మామూలు తీసుకొంటున్నారు. చెన్నై, తిరుపతి, విజయవాడ ప్రాంతాల్లో ప్రమాదాలు చేసి రిపేర్లు చేయించుకొని నెల్లూరు మీదుగా తీసుకెళ్లే వాహనాల వద్ద కూడా ట్రాఫిక్ పోలీసులు భారీగానే గుంజేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసుల్లో సంస్కరణకు ఎస్పీ ఏదో ఒక ప్రయత్నం మొదలెట్టాల్సి వుంది.

## జన్మభూమితో ప్రజలకు 19కోట్లు లబ్ధి

జిల్లాలో పది రోజుల పాటు జరుగనున్న 19విడత జన్మభూమి కార్యక్రమంలో 1,03,037 మంది లబ్ధిదారులకు 19కోట్ల 20లక్షల రూపాయల మేర ఉపకరణాల ఆర్థిక సహాయం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందజేయనున్నట్లు సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా ఉపాధి కల్పించేందుకు 83,105మందికి 12.78 లక్షలు, ఎన్‌సి కార్పొరేషన్ ద్వారా 1776 మందికి 107.26లక్షలు, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా 292 మందికి 100.60లక్షలు, బిసి కార్పొరేన్ ద్వారా 774 మందికి 340.46 లక్షలు ఇస్తామన్నారు. 5,252 మందికి గ్యాస్ కనెక్షన్లు, ఆదరణ పథకంలో 27లక్షలు, బాలిక సంరక్షణ క్రింద 2012 మందికి 100.60లక్షలు ఇస్తామన్నారు.

## కట్టేశారా

4వ పేజీ కొరవ

కాబట్టి తస్లీమా కేసును సిబిఐ లేదా సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## ఆర్తి

9వ పేజీ కొరవ

ఈ చిత్రాన్ని తీస్తున్నారు. ఎప్పటికైనా ఇండియాలో ఒక సినిమా నిర్మించాలని వుందని ఇటీవల మలేసియాలో జరిగిన బాలీవుడ్ అవార్డుల ఫంక్షన్‌లో పేర్కొన్న జాకీచాన్ వెనువెంటనే ఇండియా వస్తుండడం విశేషం.

## నటనతోనే అవకాశాలు

సినీ నటీనటులకు అందమొక్కటే చాలదని, అభినయం, ఆంగికం వున్న వారే పరిశ్రమలో నిలదొక్కుకోగలరని నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. నేను అందగాడ్ని కాదు. కాని నాలోని నటనా కౌశల్యం వల్లే ఇన్నాళ్లు నన్ను ప్రేక్షకులు ఆదరించారు. నటులు కావాలనుకొన్న వారికి జ్ఞాపకశక్తి వుండాలి. మా కాలంలో పొడవైన డైలాగులు సైతం ఒకే టేక్‌లో ఓకే చేసే వాళ్లం. శివాజీ గణేషన్ మూడు పేజీల డైలాగ్ ఒకేసారి విని చెప్పేసేవాడు. ఇప్పటి తరం కూడా నటనను మెరుగుపర్చుకోవాలని అక్కినేని అభిలషించారు.

## హీరోయిన్లు గ్లామర్ బొమ్మలే!

సినీ పరిశ్రమలో హీరోయిన్లు గ్లామర్ బొమ్మలని 'ఆది' ఫేం కీర్తిచావ్లా అభిప్రాయపడింది. కీర్తి ప్రస్తుతం కాశీ, ధర్మ చిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీదేవి లాంటి హీరోయిన్లు నటించే సమయంలో హీరోయిన్ల కోసం సినిమాలు చూసే హవా నడిచేది. ఇప్పుడు ఆ సంప్రదాయం లేదు. హీరోయిన్లు గ్లామర్ పాత్రకే పరిమితమై పోయారు. అటు వంటివి వద్దనుకొన్నందునే ఆది హిట్ అయినా ఓ సంవత్సరం నాకు తెలుగులో సినిమా లేదు. గ్లామర్‌తో పాటు కథని కీలక మలుపులు తిప్పే పాత్రల్లో మాత్రమే నటిస్తానంది. హీరోయిన్‌గా పరిణతి సాధించాక విశిష్ట పాత్రలు పోషిస్తానని కీర్తిచావ్లా ఆశాభావాన్ని వ్యక్తం చేసింది.

## జాన్

9వ పేజీ కొరవ

ఒకర్ని ప్రేమించాలంటూనే తాను ప్రస్తుతం తమిళంలో బ్యాచిలర్ హీరో కావడం వల్ల ఈ ప్రచారం కొనసాగుతూందన్నాడు.

## చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

కుండా, రవి, ప్రీతిలను వదిలేస్తాడు. రవి, ప్రీతిల ప్రేమ ఫలిస్తుంది.

ఇది ఒక సాదాసీదా ప్రేమకథ. రవి, ప్రీతిల మధ్య ప్రేమ చిగురించటం, పరిపక్వ రూపం దాల్చటం 'చిత్రం మొదటి భాగంలో చూపబడింది. ప్రేమకు ఎదురైన ప్రతిబంధకాలు, బంధాలు, అనుబంధాల మధ్య సంఘర్షణ, ప్రేమ విజయం రెండవభాగంలో చూపబడింది. వీటిని దర్శకుడు తీర్చిన తీరు అంత బలంగా కనపడదు. కథ, కథనాల పట్ల దర్శకుని ప్రతిభ ఎక్కడా కనిపించదు. బ్రహ్మానందం వగైరాల కామెడి గుర్తింపు పొందలేదు. నివాస్ మాటలు రాణించలేదు. చక్రి సంగీతం సొంపుగా వుంది. వాసు కెమెరా ఇంపుగా వుంది.

రవితేజ తన పాత చిత్రాల ధోరణిలోనే కనిపించాడు. సమిత నటకలో చురుకుదనం తప్ప నటనలో పసలేదు. తనికెళ్లలో పోలీస్ అధికారి కరకుదనం కనిపించలేదు. ఉపాకిరణ్ మూవీస్ బ్యానర్‌లోరామోజీరావు నిర్మించిన ఈ చిత్రం ఆ బ్యానర్ స్థాయికి తగినట్లు లేదు!

Registered : RN 1156 / 57 No. PMG / VJ / 9 - 8 / 03





నెల్లూరు 26వార్డు నీలగిరి సంఘంలో ఎన్ఎస్డిపి వథకం క్రింద మంజూరైన పైపులైను పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, చాట్ల నరసింహారావు, సుధాకర్, యేసునాయుడు తదితరులు.

# ఇటు చూస్తే వీధుల్లో కుళ్లిన చెత్త - అటు చూస్తే మురుగులో పందుల మంద!

కావలి మునిసిపాలిటీ పరిధిలో చెత్తా చెదారం పేరుకపోయి పందుల స్వైరవిహారంతో పారిశుధ్యం క్షీణించి కంపుకొడుతున్నది. కావలి మునిసిపాలిటీ జనాభాతో పాటు పరిధి పెరగడంతో పారిశుధ్యం నిర్వహణకు గత మూడేళ్లుగా ప్రైవేటు కార్మికులచేత పారిశుధ్యపు పనులు చేయిస్తూ లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతున్నా పట్టణంలో పారిశుధ్యం మెరుగుపడటం లేదు. సరైన పర్యవేక్షణ లేకపోవడమే దీనికి కారణమనాలి. బినామి పేర్లతో కొన్సిలర్లు ప్రైవేటీకరణ కాంట్రాక్టును చేజిక్కించుకొన్నారు. అప్పటి నుండి సగం మందినే పనిలో పెట్టుకొని మొక్కుబడిగా పారిశుధ్యపు పనులు చేయిస్తుండటంలో ఎటుచూసినా చెత్త, చెదారం పేరుకుని పోతున్నది. ఈ విషయం ఇటీవల కావలి మునిసిపాలిటీ సమావేశంలో ఓ కొన్సిలర్‌కు, శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు మధ్య పెద్ద వివాదం కూడా జరిగింది. పూర్తిగా కార్మికులు వచ్చినట్లు నమోదు చేయించుకొని నిధులు ఆరగిస్తున్నారు. వీరిపై అజమాయిషీ చేయాల్సిన శానిటరీ ఇన్‌స్పెక్టర్, కమిషనర్ ఉదాసీనంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటో అర్థంకావడం లేదు. దీనిని ఆసరాగా తీసుకొని రెగ్యులర్

### కావలి టౌన్‌లో బ్రతకడమే ఒక శాపం!

కార్మికులు కూడా సక్రమంగా పనిచేయడం లేదు. వారు డ్యూటీకి రాకపోయినా శానిటర్ ఇన్‌స్పెక్టర్‌కు సన్నిహిత సంబంధాలు వుండటంతో అటెండెన్స్ వేసి, నెల మామూళ్లు గుంజుతున్నారు. మురుగు కాలువలు సకాలంలో శుభ్రపరచక పోవడంతో కొన్ని చోట్ల వీధులలో మురికి నీరు ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతున్నది. చెత్త కుండీలు ఏర్పాటు చేయకపోవడంతో వీధులలో వేసిన చెత్త మురికి కాలువలో పడి మురుగు కాలువ బ్లాక్ కావడంతోపాటు గాలికి ప్రక్కనున్న ఇంట్లో చెత్తా, చెదారం చేరడంతో గృహస్తులు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి అస్తవ్యస్త పరిస్థితులు నెలకొని మునిసిపాలిటీ కంపుకొడుతున్నా పాలక వర్గం కాని, అధికార యంత్రాంగం కాని పట్టించుకొన్న పాపాన పోవడం లేదు. పైగా కొన్సిలర్లు ఎక్కడ ఏ పనులు వస్తాయా, ఎంత మిగులుతాయా అంటూ పైరవీలు చేస్తున్నారు. పట్టణంలో పందుల బెడద మరీ ఎక్కువైపోయింది. పందుల యజమానులు పందులను స్వేచ్ఛగా వదిలివేయడంతో మురుగు కాలువలో దొర్లుతూ, బజారులలో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నాయి. పందుల నిర్మూలనకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంలో వున్న మతలబులు ఏమిటని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# ఆటోలు దండి - ఆర్టీసికి గండి!

మండల కేంద్రమైన కలువాయికి రోజూ ఆరు డిపోలకు చెందిన 25ఆర్టీసి బస్సులు వచ్చి వెళ్తూవుంటాయి. అయితే ఈ బస్సులు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు వెళ్తాయో తెలియక ఎదురు చూస్తూ సహనం కోల్పోయిన ప్రయాణికులు ప్రైవేటు వాహనాలలో ఎక్కి ప్రయాణిస్తున్నారు. దీంతో ఈ మార్గంలో నడిచే ఆర్టీసి బస్సులు భారీగా తిరగడం మూలాన సంస్థకు లక్షల రూపాయల నష్టం వాటిల్లుతోంది. కలువాయిలో 25ఆటోలు, 5జీపులు, 3కార్లు, 3టెంపోలవారు నిత్యం పందల కొద్ది ప్రయాణికులను చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చేరవేస్తూ వేలాది రూపాయలు సంపాదిస్తున్నారు. ఒక ఆటో వున్నవారు ఏడాది గడిచేసరికి రెండో ఆటోను కొనుగోలు చేస్తున్నారు. ఇక్కడి ప్రైవేటు వాహనాలకు పర్మిట్లు ఉండవు. అలాగే డ్రైవర్లకు అసలు లైసెన్సులే వుండవు. ఒక్కొక్క ఆటోలో ప్రైవేటువారు 20మంది ప్రయాణికులను ఎక్కిస్తుంటారు. దీంతో అప్పుడప్పుడు కొన్ని ఆటోలు తరగబడ్డా ప్రయాణికులను ఆస్పత్రిపాలు చేస్తూ వికలాంగులను చేస్తున్నాయి. అన్ని ప్రైవేటు వాహనాలు ఒక్కసారిగా బస్టాండులో చేరితే ఆర్టీసి బస్సుకు నిల్చునేందుకు జాగా వుండదు. పాదచారులు సైతం బస్టాండు గుండా పోలేక మరో మార్గాన్ని వెతుక్కోవలసి వస్తున్నది. ప్రభుత్వ సర్వీసుల ఆదాయానికి గండి

### కలువాయి బ్రేక్ ఇన్స్‌పెక్టర్‌కు కళ్లుకన్పడవా?

కొడుతున్న అక్రమ ప్రైవేటు వాహనాలపై చర్యలు చేపట్టాల్సిన బ్రేక్ ఇన్స్‌పెక్టర్ నెల మామూళ్ల వలలో చిక్కుకొని చూసీ చూడనట్లు పోతున్నాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పొదలకూరు, ఆదూరుపల్లి, చిజర్ల, కలువాయి, సోమశిల, అనంతసాగరం, ఉత్తమూరుల మీదుగా పందకూపైగా ప్రైవేటు వాహనాలు అక్రమంగా ప్రయాణికులను చేరవేస్తుంటే పాపం ఈ ప్రాంత బ్రేక్ ఇన్‌స్పెక్టర్‌కి ఇవేవి కన్పించవు. నీరు లేక, పంటలు పండక రోడ్లపాలైన రైతుల ట్రాక్టర్లు పట్టుకోవడంలో మాత్రం బ్రేక్ ఇన్స్‌పెక్టర్ గారికి ఎక్కడలేని ఆసక్తి కన్పిస్తున్నది.

### జన్మభూమి సభల్లో ఉద్రిక్తత

మనుబోలు మండలం పిడూరు, వెంకన్నపాళెం గ్రామాల్లో మంగళవారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో ఘర్షణలు చోటుచేసుకొన్నాయి. పిడూరులోని పాత దళితవాడకు మంచినీరు రాకుండా గ్రామ భూస్వాములు చేస్తున్నారని దళిత నాయకుడు దారా పోలయ్య అధికారులతో వాగ్వివాదానికి దిగారు. దీంతో గ్రామసభలో గందరగోళం చెలరేగింది. వెంకన్నపాళెం గ్రామంలోని పైలెట్ ప్రాజెక్ట్ విషయంలో లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగమవడానికి నాయకులు, అధికారులే కారణమని ప్రజలు నిలదీయడంతో అధికారులు ఈ గ్రామసభను నిర్వహించలేక పోయారు.

# చినుకు రాలక చింతిస్తున్న రైతన్న!

ఉదయగిరిలో రుతుపవనాల ప్రభావంగా తొలకరి చినుకుల పలకరింపులే తప్ప, తదుపరి వాన జాడే కనిపించక పోవడంతో మెట్ట రైతులు లొట్టలేసుకొంటూ ఆకాశం వైపు ఆశగా చినుకు కోసం ఎదురు చూస్తున్నారు. ఉదయగిరికి ప్రధాన జలవనరులైన గండిపాళెం, నక్కలగండి, మర్రిపూట్ల వాగు రిజర్వాయర్లు వేసవికి ముందే ఎండిపోవడం; తర్వాత చినుకు జాడ లేకపోవడంతో సాగు నీటి మాట దేవుడెరుగు, త్రాగునీటికి కూడా ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. రుతుపవనాల ప్రభావంగా ఈ దఫా భారీ వర్షాలు పడతాయని చెప్పిన శాస్త్రవేత్తల అంచనాలు తారుమారు కావడంతో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఉదయగిరి, సీతారాంపురం, వరికుంటపాడు, దుత్తలూరు, మర్రిపాడు మండలాల్లో త్రాగునీటి కొరత తీవ్రరూపం దాల్చింది. పిల్లాపేరు, బొగ్గేరులలో నీటి ప్రవాహం లేకపోవడం; స్థానికంగా గ్రామాలలో ఉండే చెరువుల్లో నీరు లేక బీటలు బారడంతో ఊటలు లేక బోరు బావులు ఎండిపోతున్నాయి. మైళ్ల పర్యంతం నడిచివెళ్లి బిందెడు నీళ్లు తెచ్చుకొంటున్న దయనీయమైన స్థితి నేడు ఉదయగిరి ప్రాంతంలో కనిపిస్తూంది.

అటవీ ప్రాంతంలో సంచరించే మూగ జీవాలు దప్పిక తీర్చుకొనేందుకు గ్రామాల చెంతకు చేరుతుండడంతో అదే అదునుగా భావించి గ్రామస్తులు వాటిని వధించి విందు చేసుకొంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఉదయగిరి మండలంలోని కొండ క్రింద గ్రామాలలో నిత్యకృత్యమయ్యాయి. గ్రామాలలో పశువుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. బడవుల్లో, ఎడారి ప్రాంతాల్లో ఉన్న బోర్లకు అనుబంధంగా తొట్ల నిర్మాణం చేపట్టినా గంటల కొద్ది కొట్టినా చుక్కనీరు రాక పోవడంతో వాటి నిర్మాణం వృధాగా మారి పోయింది. పల్లెల్లో కులవృత్తి చేసుకొని జీవించే రజకుల పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. గ్రామాలలో రైతుల బట్టలు ఉతికితేనే రజకులకు భోజనం. అలాంటిది వర్షాలు లేక బావులు, కుంటలు, చెరువులు, వాగులో నీరు లేక

### ఉదయగిరి రైతాంగం బ్రతుకు దుర్భరం

పోవడంతో, ఉతికేందుకు వీలులేక నెలకొకసారి నీరున్న చోటకు వెళ్లి ఉతికి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం తొలకరి జల్లులకు దుక్కిదున్నిన రైతన్నలు ఆరుతడి క్రింద పొద్దుతిరుగుడు పంట విస్తారంగా సాగు చేశారు. వ్యవసాయ బావుల ఆధారంగా ఉన్న కొద్దిపాటి నీటితో పారుదల చేయించేందుకు విద్యుత్ సరఫరా అంతరాయం అధికంగా ఉండడంతో రాత్రులు సైతం పొలాల్లోనే కాపురాలుంటూ నీరు పారించుకొనే దైన్య స్థితిలో ఉదయగిరి మెట్ట రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. వరుణదేవుడు కరుణిస్తాడో లేక ప్రభుత్వం కృత్రిమ వర్షాలు కురిపిస్తుందో తెలియదు గాని అప్పటి వరకు రైతు కంటికి కునుకులేదంటే ఆశ్చర్యంకాదు.

## రక్షక్

5వ పేజీ కొరవ

ప్రత్యక్షమవుతుంది. ఇంటి యజమాని స్థాయిని బట్టి వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు. ఎండాకాలం అంతా ఇలా గడిచినప్పటికీ బావులలో నీరు వుండటంతో ఈ దండకాలు తెలియలేదు. ప్రస్తుతం ఎండలు తగ్గినా వానలు లేకపోవడంతో, బోర్లు వేయడం ఎక్కువయింది. దీనితో 'రక్షక్' జట్టుకు శ్రమలేని ఆదాయం వస్తోంది. ఈ వ్యవహారంలో బోర్లు వేసే వారే 'రక్షక్'లకు సమాచారం అందిస్తున్నట్లు తెలుస్తోంది. 'రక్షక్' జట్టుకు రాత్రిపూట ఇతర ఆదాయం ఎలాగూ వుండనేవుంది. కావలిలో 'రక్షక్' పోలీస్ వ్యవస్థకు లంచాల భక్షణే ధ్యేయంగా మారింది.

### మనుబోలు వద్ద రోడ్డు ప్రమాదం

మనుబోలు మండలం కలువాయి రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించారు. రాయవేలూరు నుంచి కంకర లోడుతో నెల్లూరు వెళ్తున్న లారీని, ఏలూరు నుంచి చెన్నైకు వెంట్రుకల లోడుతో వస్తున్న మినీ వ్యాను బలంగా ఢీ కొట్టింది. వ్యాన్‌ను నడుపుతున్న దాని యజమాని వై.వెంకటరమణయ్య, చెన్నైకి చెందిన బి.స్వజిత్‌దాస్ అక్కడికక్కడే మృతి చెందగా, వ్యాను క్లినర్ రాజు, లారీ డ్రైవర్ గౌస్‌బాషా గాయపడ్డారు.

### పది టన్నులు ఇనుము మాయం

సర్వేపల్లి నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల్లో అవినీతి తాండవిస్తుంటుంది. కాని అధికారులెవరూ ఈ విషయమై కాంట్రాక్టర్లను అడగరు. వీరంతా అధికార తెలుగుదేశం నాయకులు కావడమే అందుకు కారణం. సర్వేపల్లి కాల్వపై మాదరాజు గూడూరు వద్ద కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం అనుమతించింది. కొత్త బ్రిడ్జి నిర్మాణానికి పాత బ్రిడ్జి ధ్వంసం చేయను కాంట్రాక్టర్లు నడుం బిగించారు. బ్రిటీషర్ల కాలంలో నిర్మించిన పాతబ్రిడ్జి ధ్వంసంలో 10 టన్నుల ఇనుప గడ్డర్లు బయటపడ్డాయి. వాస్తవంగా ఈ ఇనుమును బహిరంగ వేలం ద్వారా అమ్మాలి. కాని కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై ఈ పది టన్నుల ఇనుమును మాయం చేసేశారు. ఈ వ్యవహారాన్ని జిల్లా ఉన్నతాధికారులు ఒకసారి పరిశీలిస్తే ఈఅవినీతి వ్యవహారం బట్టబయలవుతుంది.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.